VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

* * Regd No. H. 203

విశాలాంధ్ర

902306

సంపుటి 16, సంచిక 81] విజయవాడ 14—6—1966 మంగళవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75



అమెరికాకుభారత్ తొంగుబాటు పైఆఫ్రేషియా దేశాలఆందోళన

రూపాయి విలువ తగ్గింపువల్ల భారతదేశ అలీన విధానం బలహీనపడినట్లేనని భావన

భారతదేశ అంతర్జాతీయ గౌరవ ప్రతిష్ఠలు మంటగలుస్తున్నవని పాక్-చైనాల సంబరం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

న్యూఢిల్లీ, జూన్ 13

అమెరికా ఒత్తిడికిలోనై భారతదేశం తన రూపాయి విలువను తగ్గించుకోవడం ఫలితంగా భారత అలీన విధానం బలహీనపడిందని ఆసియా, ఆఫ్రికా దేశాలు భావిస్తున్నాయి అమెరికాను ప్రతిఘటించడంలో భారత ప్రభుత్వ శక్తిని యీ దేశాలు అనుమానిస్తున్నాయి ఇందుకు తీవ్రాందోళనను వెలిబుచ్చుతున్నాయి.

రూపాయి విలువ తగ్గింపుకు దారితీసిన కుటనలు భారత విదేశాంగ విధానంలో విదేశీయుల ప్రత్యక్షజోక్యం చెప్పు పెరుగుతున్నందుకు నిదర్శనమని ఈ దేశాలు భావిస్తున్నాయి. అమెరికా విదేశాంగ విధాన లక్ష్యాలను త్రిప్పి కొట్టడంలో భారత ప్రభుత్వ శక్తిని తీవ్రంగా శంకించాల్సి వస్తున్నదని ఈ దేశాలు భావిస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి భారత ప్రభుత్వం అడుగుడుగునా తలవంచడంలో దాని అలీన విధానమూల లక్ష్యాలే నిస్సారమైనవనీ, ఇటీవల కాలంలో కంటె ప్రస్తుతం భారతవిదేశాంగవిధానం కుప్పకూలి నీరసపడిపోవడం సంభవమనీ ఈ దేశాలు భావిస్తున్నాయి.

చైనా, పాకిస్తాన్‌ల సంబరం

రూపాయి విలువను తగ్గిస్తూ భారతదేశం తీసుకొన్న నిర్ణయంవల్ల పాకిస్తాన్, చైనాలు సంబరపడుతున్నట్లు తెలుస్తున్నది.

విదేశీఒత్తిడి కరలులేకుండా భారతదేశం నిలబడలేదని ఈ నిర్ణయం స్పష్టీకరిస్తున్నదని ఈ తమదుదేశాలూ భావిస్తున్నాయి తత్ఫలితంగా భారతదేశం ఆత్మగౌరవాన్ని కోల్పోవడమేగాక అంతర్జాతీయంగా గౌరవ ప్రతిష్ఠలను కోల్పోతుందని ఇవి భావిస్తున్నాయి. దీనివల్ల పాకిస్తాన్‌లో ఖుషీవంటి యుగోస్లావ్ కమ్యూనిస్టు శక్తులకు మరింతగా ప్రోత్సాహం లభించగలదని భావించబడుతున్నది.

పాతనోట్ల చెలామణి రద్దు

ఆర్థికశాఖ యోచన

న్యూఢిల్లీ, జూన్ 12

భారతీయ కరెన్సీని మొత్తంగా చెలామణినుంచి రద్దుచేసే విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఎరిలిస్తున్నట్లు తెలుస్తున్నది.

అయితే, యీ విషయంపై తుది నిర్ణయం జరగలేదని ప్రభుత్వ సన్నిహిత వర్గాలద్వారా తెలియవస్తున్నది.

ఈ మార్పువల్ల బ్యాంకు ఖాతాల్లో నిలవలకు ఎలాంటి నష్టము వుండబోదని అధికారులు అంటున్నారు. (ఐ. పి. ఏ)

మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ప్రారంభం

తెనాలి, జూన్ 13

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమయ్యింది. ఆరు రోజులనుండి జరుగుతున్న హోటల్‌బ్యూరో సమావేశం నిన్న ఉదయంతో ముగిసింది.

35 మంది కేంద్రకమిటీ సభ్యులూ పాల్గొంటున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ యం పరమేశ్వరన్ సమావేశం ప్రారంభంతో కార్యవర్గ సభ్యులను స్వాగతం తెల్పారు.

మహారాష్ట్ర కమ్యూనిస్టునాయకుడు పెద్ద లేక్. బెంగాల్‌కమ్యూనిస్టుఉద్యమనిర్మాతల్లో ఒకరయిన అజయ్ ఘోష్ మృతికి కమిటీ ప్రారంభ సమావేశంలో సానుభూతి తీర్మానాలు ఆమోదించబడినవి శ్రీ బసవపున్నయ్య తత్ఫలితాలను విలేకరులకు చెప్పారు.

మన రాష్ట్రాలలో ఇటీవల సాగిన ఆంధ్ర తమిళనాడులో అనుభవం పాఠాలు మొదలు జోలోట్టు అర్థించుకూడా మరో తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది. సమావేశం వచ్చేనెలకు కార్యవర్గం ఉపసంఘం యిస్తుంది.

క్యూబావిద్రోహముఠాకు సైనిక శిక్షణ

నికరాగ్వే సంసిద్ధత

న్యూయార్క్, జూన్ 13

క్యూబాపై దాడి చేయడానికి క్యూబావిద్రోహులకు నికరాగ్వేలో సైనికశిక్షణ ఇవ్వడానికి నికరాగ్వే అధ్యక్షులుసంపినఆహ్వానాన్ని తాము అంగీకరించినట్లు ప్రవాసంలో ఉన్న క్యూబా విద్రోహుల సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

ఈ విద్రోహసంస్థ ఒకవారం క్రితం ఇక్కడ ఏర్పాటైంది.

ఈ విద్రోహ సమితి 'నవక్యూబా విముక్తి సైన్యం' అనే పేరుతో నికరాగ్వేలో స్థావరాలు కల్పించడానికి ఆ దేశ అధ్యక్షుడు ఆహ్వానించాడు.

ఈ సైన్యంతో క్యూబాపై దాడిచేయడానికి పూనుకొని మియామీలోని పిగ్ అఖాతంలో చాపుతప్పి కన్ను లొట్టబోయి తిరిగివచ్చిన వీరులు, సౌత్ కరోలినాలోని ఫోర్ట్స్ చేతిలో శిక్షణపొందిన మాజీ క్యూబా సైనికులూ, కాస్ట్రోతో దేశ బహిష్కారిణ పొందిన సైనికులు వుంటారని ఈ ప్రకటన పేర్కొన్నది.

గత బుధవారంనాడు నికరాగ్వే అధ్యక్షులు బ్రాన్ వద్ద ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈ విద్రోహ ముఠాకు సైనిక శిక్షణ ఇవ్వడానికి తన సంసిద్ధతను ప్రకటించారు.

చాకుపోటుకు మరణదండన

విప్లవ వ్యతిరేకులపై చైనాలో బహిరంగవిచారణ

పెకింగ్, జూన్ 13

ఇదివ విదేశీ యాత్రికులను పంటయింటి చాకుతో గాయపరచిన ఆరోపణతో నేడు పెకింగ్‌లో ఒక వ్యక్తిని బహిరంగ విచారణ జరిపి మరణదండన విధించారు.

విప్లవ వ్యతిరేకియైన క్షుద్రదాడుడనేది కూడా అతని మీది ఆరోపణ. కోర్టు అధ్యక్షుడు అక్కడికిపోలు "నేడు దేశంలో సాగుతున్న వర్గ పోరాటాలకు ప్రతిబింబం" అని వర్ణించారు.

యాంగ్ కువోచింగ్ అనే ఆ వ్యక్తి ఒక పాత్రికేయుల మహాసభకు వచ్చి మావో ప్రతినిధివర్గ నాయకుడు ఒకరి ట్రవోరేను పెకాసిదనూ, తూర్పు జర్మనీ రాయబార కార్యాలయోద్యోగి జ్యా మూహ్లోను ముఖంమీదను కత్తితో కొట్టి గాయపరచడనీ, వారిద్దరు హాస్పిటల్‌లో కోలుకొంటున్నారనీ సవరైన వార్తాసంస్థ ప్రకటించింది.

విచారణకు 13 వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. "విప్లవ వ్యతిరేకులందర్నీ తుడిచిపెట్టాలి." మొదలయిన నినాదాలు వ్రాసిన స్ట్రీమిల్లు ఆ ప్రదేశ మంతా ప్రేలాడగజూచారు.

యాంగ్‌ను కాల్చివేయడానికై తీసుకు పోతూండగా ప్రజలు పెద్దపెద్ద నినాదాలతో గర్జించారు.

"చైనా ప్రజలకూ, ఇతర దేశాల ప్రజలకూ విశ్వ స్నేహ సౌభ్రాతృత్వాలు సర్వత్రా లభించాలి" అనేది వానిలో ఒకటి.

కంపాలా, జూన్, 12

ఉగాండాలో మూడు రోజులపాటు పర్యటన జరపడానికి ఇజ్రాయిల్ ప్రధానమంత్రి లెవీఎష్కోల ఈ సాయంత్రం బయలుదేరారు.

రూపాయి విలువ తగ్గింపు తేయాకు పరిశ్రమకు లాభదాయకమట!

డార్జిలింగ్, జూన్ 13

రూపాయి విలువ తగ్గింపడంవల్ల మన దేశపు తేయాకు దిగుమతిదారులు అమెరికా, ఆస్ట్రేలియా దేశాలనుంచి విరివిగా ఎగుమతి ఆర్డర్లు అవకాశం పుందని డార్జిలింగ్ ప్రాంతంలో ప్రముఖ తేయాకు తోటల యజమాని, శ్రీ బి. సి. ఘోష్ అన్నారు.

సింహళ దేశానికి రవాణా విషయంలో గల మంచి అవకాశం దృష్ట్యా గత 10సంవత్సరాలలో ఈ దేశాలలో పన తేయాకు మార్కెట్టుకు చెప్పతగినదని, ఇప్పుడా అవకాశం సింహళానికి వుందని అన్నారు.

కిలో ఒక్కింటికి రు 2 చొప్పునతేయాకు ఎగుమతిపై వేసిన సుంకంవల్ల ఎగుమతుల కెట్టి దెబ్బ తగలదన్నారు.

సోవియట్ యూనియన్ ఏటా డార్జిలింగ్‌లో ఉత్పత్తి అయ్యే తేయాకులో నాలుగిట మూడు వంతుల్ని దిగుమతి చేసుకుంటున్నదనీ, ఆ మార్కెట్టుకు ప్రభుత్వ నిర్ణయంవల్ల ఎట్టి దెబ్బ తగలగలదని అన్నారు.

అందువల్ల తేయాకు తోటల యజమానులకు బ్యాంకులు విరివిగా రుణాలు యిస్తే తద్వారా మనదేశంలో ఇంకా ఈ పరిశ్రమను అభివృద్ధిచేసి, ఎగుమతుల్ని పెంచవచ్చునని అన్నారు.

నాగాలాండ్ శాసనసభ

కొహిమా, జూన్ 13

నాగాలాండ్ శాసన సభలో వున్న మొత్తం 46 స్థానాలను అధికార పార్టీ అయిన సోషలిస్టుపార్టీ కైవసం చేసుకున్నది.

ఇటీవల 13 నియోజక వర్గాల్లో ఉపఎన్నికలు జరగ్గా 12 స్థానాల్లో అధికారపార్టీ అభ్యర్థులు గెలిచారు. ఒక స్థానంలో ఇండిపెండెంట్ నెగ్గారు.

కాని మొన్న శనివారం గెలుపొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేసే సమయానికి ఇండిపెండెంట్ అభ్యర్థితరఫా అధికార పార్టీలో కలిసిపోయారు.

13 మంది సభ్యులచేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈఉత్పన్నానికి నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ ఏ. షిలు, ఆయన మంత్రివర్గ సహచరులు హాజరయ్యారు.

200 తులాల దొంగ బంగారం పట్టివేత

మద్రాసు, జూన్ 13

బొంబాయినుండి బి. ఎ. సి. కార్పొరేషన్ విమానంలో మద్రాసు వచ్చిన ప్రయాణీకుడివద్ద 200 తులాల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

కోసిగిన్ తీవ్రాందోళన

సోవియట్ నాయకులకు నచ్చజెప్పడానికి జులై 2వ వారంలో ప్రధాని మాస్కో యాత్ర?

న్యూఢిల్లీ, జూన్ 13

భారత-సోవియట్ వ్యాపారంపై రూపాయ విలువ తగ్గింపు ప్రభావాన్ని గురించి సోవియట్ ప్రధాని కొసిగిన్ తీవ్రాందోళనను వ్యక్తం చేశారని తెలుస్తున్నది.

ఈ సమస్యపై విదేశీ వత్తిడికి భారత ప్రభుత్వం లొంగిపోయిందని కూడ సోవియట్ ప్రభుత్వం ఆందోళనజెందుతున్నది.

జులై రెండవ వారంలో భారత ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ మాస్కోవెళ్ళవచ్చునని తెలుస్తున్నది. సోవియట్ ప్రధాని కొసిగిన్‌కు రూపాయి విలువ తగ్గింపును గూర్చి నచ్చజెప్పడానికి ప్రధాని శ్రీమతి గాంధీ మాస్కో ప్రత్యేకంగా వెళ్లుతున్నారు. భారత సోవియట్ సంబంధాలపై రూపాయి విలువ తగ్గింపు పరిణామాలను తప్పిస్తారు.

రూపాయి విలువ తగ్గింపుపై భారత-సోవియట్ సంబంధాలలో యేర్పడిన అయోమయ పరిస్థితిని తొలగించడానికి ఉన్నత స్థాయి చర్చలు జరిగినట్లు భావించబడుతున్నది. శ్రీ అశోక్ మెహతా సోవియట్ పర్యటన ప్రస్తుత దశలో అంత ఉపయోగకరంగా లేకపోవచ్చునని, అందువలన ఆయన పర్యటన వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోవియట్ పర్యటన వేదీమార్పుకెందాయి. ఈ నెల 21 న ఆయన మాస్కో వెళ్లగలని భావించబడుతున్నది.

రూపాయి విలువ తగ్గింపుపై సోవియట్ నాయకులతో చర్చలు సాగిస్తాయి. ప్రభుత్వ స్థాయిలోనున్న సమస్యలను నిర్వహించడానికి శ్రీమతి ఇందిరాగాంధీకి ఈ చర్చలు తోడ్పాటుకరంగా ఉంటాయి.

ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా, ప్రధానిలోపాటుగాని లేదా ప్రధాని పర్యటన అనంతరంగాని సోవియట్ పర్యటన జరపవచ్చును. ఈలోగా పదవ్రణాళికలోనున్న అసమతాలు తొలగిస్తాయని భావించబడుతున్న కారణంగా మార్పుజెందిన శ్రీమెహతా మాస్కో పర్యటన చర్చలకు సహకారంగా ఉండవచ్చును. చతుర్థ ప్రణాళికలోని ముఖ్యాంశాలపై, ప్రణాళిక మోతాదు పై ప్రణాళికాసంఘంలోని తీవ్ర వైరుధ్యాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు, నాల్గవ ప్రణాళికకు సోవియట్ యిచ్చే సహాయం

(మిగతా 6 వ పేజీలో)

వ్యవసాయశాఖకు అవసరమయిన విమానాల ఉత్పత్తి

రక్షణశాఖ పరిశీలన

బెంగుళూరు, జూన్ 13

వ్యవసాయ పనులకు ఉపయోగపడేవిమానాలను తయారుచేయాలనే ప్రతిపాదన ప్రస్తుతం రక్షణ మంత్రిత్వశాఖ ముందున్నది.

వ్యవసాయ పనులకు గాను 470 విమానాలను సప్లయి చేయవలసిందిగా ఆహార శాఖ రక్షణ శాఖను కోరింది. రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ ఎ. యం. భౌమిక్ దీనికి సంబంధించి విలేకరులకు చెప్పారు.

హిందుస్థాన్ విమానాల ఉత్పత్తి కర్మాగారంలో రూపొందించబడిన క్రిషక్ విమానంలో కొన్ని మార్పులుచేసి, వ్యవసాయ పనులకు వాడుకోవచ్చునని. ఏమయినా, వ్యవసాయావసరాలను సమర్థవంతంగా తీర్చగలదే విధంగా కొత్తమూలన విమానాలను రూపొందించవలసి వుందని అన్నారు.

వ్యవసాయ శాఖకు చాలా విమానాలు కావాలనీ వాటిని విదేశాలలో కొనాలంటే విదేశీ దవ్యమారకం అపరిమితంగా ఖర్చవుతుందనీ అందువల్ల మనమే వాటిని తయారుచేసుకుంటే మంచిదని పత్రికా గోష్ఠిలో హాజరయిన అధికారి ఒకరన్నారు.

హిందూస్థాన్ విమాన ఉత్పత్తి ఫ్యాక్టరీ సంతృప్తికరంగా పనిచేస్తున్నదని, 1965-66 లో ఫ్యాక్టరీ ఉత్పత్తుల విలువ రు. 15 కోట్లు దాటి వున్నదని చెప్పారు.

విదేశాలనుంచి అవసరమైన యంత్రాలు సకాలంలో రాక హెచ్ యస్ 24 సమానా విమానాలు తయారీ ఆలస్యం కలుగుతున్నాయి.

అవామీలీగ్ అధ్యర్యాన తూర్పు పాకిస్తాన్‌లో రైతు దినోత్సవం జరుగుతుంది.

బొంబాయివద్ద మోరాలు ప్రమాదం: 57 మంది మృతి

170 మందికి గాయాలు, 106 గురి విషమ పరిస్థితి

బొంబాయి, జూన్ 13

ఉత్తర బొంబాయిలో కేంద్రరైల్వేకుచెందిన మాతుంగాలో రైల్వే స్టేషన్‌వద్ద రెండు ప్రయాణికుల రైళ్ళు ఢీకొన్న ఫలితంగా 57 మంది చనిపోయారు. 170 మందికిపైగా గాయపడ్డారు. అందులో 106 మంది పరిస్థితి ప్రమాదంగా వున్నది.

ఢీకొన్న రెండురైళ్ళలో ఒకటి విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌కు వెడుతున్నది. ఇంకోటి బొంబాయికి 20 మైళ్ళ దూరంలోవున్న థాణా వెడుతున్నది.

థాణావెడుతున్న రైలు పోతపడిన లైను మీదగావాక యింకొక లైనుమీద పోయిన ఫలితంగా లెవెల్‌క్రాసింగ్‌వద్ద యీ ప్రమాదం జరిగింది.

ఈ థాణా పైపు పోతున్న రైలు మొదటిపెట్టె పూర్తిగా నాశనం అయింది. మరో రెండు పెట్టెలతోసహా యీ పెట్టెలు తప్పి పడిపోయింది. మొదటి పెట్టెలో ప్రాణనష్టం యెక్కువగా వుండవచ్చునని తెలుస్తున్నది.

దక్షిణం పోతున్న రైలుకు కొంతనష్టం కలిగింది. రైలుమార్గం పూర్తిగా ధ్వంసం అయిందని వార్తలందుకున్నాయి. థాణా మెయిన్లు, లైను నుంచి తీసిన 1½ ఫాతిక రాళ్లు చుక్కలు చుక్కలుగా అంచు పోయాయని యీ ఉదయం 9 గంటలకు పోలీసులు చెప్పారు.

బొంబాయి నగరంలోవున్న అనేక పరిహారంకింద ఒక్కొక్కరికి కేంద్ర రైల్వే శాఖ 500 రూపాయలు నష్టపరిహారంగా ప్రకటించింది. గాయపడినవారికి 300 రూపాయలు యిస్తుంది.

మరణించినవారిలో ఎక్కువమంది స్కూలుపిల్లలు, మహిళలు వున్నారు.

ప్రమాదవార్త తెలియగానే రైల్వేమంత్రి పాటిల్ ఢిల్లీనుంచి బొంబాయికి హుటాహుటిని బయలుదేరి వెళ్ళారు.

కాంగ్రెస్ పార్లమెంటరీకార్యదర్శి సమావేశాని. కని పాటిల్ ఈ రోజుతమయము ఢిల్లీవచ్చారు

ప్రధాని, ఇందిరాగాంధీ, ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌లు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ టెలిగ్రామ్‌లు పంపారు.

ప్రమాదంలో గాయపడిన వారిని చేర్చిన సియాన్ హాస్పిటల్ ముందు విషణ్ణవదనాలతో వందలాది పురుషులు, స్త్రీలు తమ వారి గతి ఏమయ్యిందోనని ఆందోళనతో దారులు తీరి నిలబడి వున్నారు.

బీహార్ వడగాల్పుల్లో 303 మంది మరణం

గ్రామీణ ప్రాంతాలలో వందలాది జనం అనువులు బాసినట్లు వార్తలు

పాట్నా, జూన్ 13

గత కొంది రోజులుగా వస్తున్న వడగాల్పులకు గురయి బీహార్ రాష్ట్రంలో యిప్పటికి 303 మంది ప్రజలు మరణించారు. ఇంత దారుణంగా ఇటీవలిసంవత్సరాలలో వడగాల్పులు లేవని అధికార, అనధికార వర్గాలవారంటున్నారు.

పాట్నాలో 130, గయలో 31, దర్భాంగాలో 37, షహాబాద్ 20, మాంఘిర్ 13, సంతాల్ పరగణాలు 22, నాజరబాగ్ 10, జమ్షెడ్‌పూర్ 4, భాగల్పూర్ 9, ముజఫర్‌పూర్ 9, పూర్ణియాలో యిరవు గాల్పులవాతపడి మరణించినట్లు జిల్లా అధికారులు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో ఎంతమంది ఎండ వేడికి తాళలేక మరణించారో తెలియటం లేదు. గ్రామీణ ప్రాంతాలలో మరణాల సంఖ్య వందల వరకు ఉండవచ్చు. పటనాలలో కూడా సాయంత్రం అయినాక మరణించిన వారి వివరాలు తెలియవలసేవి.

పాట్నాలో ప్రధాన స్మశాన వాటికలోనే గాల్పులకు గురయి మరణించిన 80 మందిని ఈరోజు సమాధి చేశారు.

స్మశాన వాటికకు వెళ్లిన పత్రికా విలేకరులతో కరోల్ అతిథి ఆసామి హాట్లా మరణించిన వారిని ఒక్కరోజున 400 మందిని అక్కడ దహనం చేశారని. వారిలో కనీసం సగం మందివరకు ఎండదెబ్బకు మరణించిన వారేనని అన్నారు.

మృతుల సంఖ్య ఎక్కువ గావటంతో శవం మేయడానికి కర్రెలు కరువు ఏర్పడిందని అయన అన్నారు

ఈరోజు మధ్యాహ్నం 20 మందిని ఈ స్మశానంలో దహనం చేశారు.

గత వారంలో ఎండ దెబ్బకు గురయి పాట్నా మెడికల్ హాస్పిటల్‌లో చేర్చిన 80 మందిలో 31 మంది మరణించారు.

హాస్పిటల్ పనివారికి పారిశ్రామిక తగాదా చట్టం వర్తింపు

సమరణకు ఉపసంఘం నిరాకరణ

న్యూఢిల్లీ, జూన్ 13

హాస్పిటల్స్, డిస్పెన్సరీలలో పనివారిని 1947 పారిశ్రామిక తగాదాల చట్ట పరిధిలో లేకుండా చెయ్యాలనే సూచనను ఆ సమస్య పరిశీలించవలసిందిగా త్రైపాక్షిక కార్మిక మహాసభ నియమించిన ఉపసంఘం నిరాకరించింది.

ఆరోగ్య మంత్రిత్వశాఖల ప్రతినిధులు, కార్మికుల ఉద్యోగుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు ఆ ఉపసంఘంలో వున్నారు.

హాస్పిటల్ పనివారిని తద్వారా నుంచి తప్పించాలంటూ తెచ్చిన సవరణను ప్రత్యామ్నాయంగా ఉద్యోగులు, యజమానులు పరస్పర సహకారంతో ఒక తీర్మానం కొన్నింటిని ఉపసంఘం ప్రతిపాదించింది. పనివారు తమ ఇబ్బందులను సరాసరి వెళ్ళి చెప్పుకొనేందుకు ఒక అధికారిని నియమించాలనేది ఆ సూచనలలో ఒకటి. పనివారి ఇబ్బందులను త్వరితంగా పరిష్కరించేందుకు వర్కులు జరపడానికై ఇరు పక్షాలవారితో సమితి సంప్రతింపుల యంత్రాంగాన్ని ఏర్పరచాలనేది మరొకసూచన. ఈయంత్రాంగంవలన పరిష్కారం కాలేదా మరిన సమస్యలనే పద్ధతి పరిష్కారానికి వెళ్లాలి. సంప్రతింపుల యంత్రాంగంలో జరిగిన పరిష్కారాలకూ పద్ధతి పరిష్కారాలను సత్వరం అమలు జరపాలి - అనేవి మరో రెండు సూచనలు.

జూన్ 24 బెంగుళూరులో జరిగే కేంద్ర ఆరోగ్య కౌన్సిల్ సమావేశంలో ఈ ఉపసంఘం సూచనలు చర్చకు వస్తాయి.

ఆగ్రాలో 100 మంది పసిపిల్లల మరణం

ఉదరకోశవ్యాధి కారణంగా

ఆగ్రా, జూన్ 13

ఈ వేసవిలో ఆగ్రాలో ఉదరకోశవ్యాధితో 100 మందికిపైగా చిన్నారులు మరణించారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉదరకోశవ్యాధి మరణాలు విస్తృతంగానే ఉన్నాయి.

గోల్పారా, నాగాంగ్ జిల్లాలు వరద నీట మునిగిపోయాయి

ఈరోజు మధ్యాహ్నం అధికార వర్గాలవారన్నారు.

ఉత్తర కామరూప్‌లో 24 గ్రామాలు పూర్తిగా నీట మునిగిపోయాయి.

నిన్న ఎడతెరపిలేకుండా కురిసింది. ఈ ప్రాంతంలోని జనులు నంట సిటీలో మునిగిపోయింది.

గత వారం నుంచి వస్తున్న వరదలకు గురయిన ఈజిల్లాలో మళ్లీనూ మరణించారు. రోడ్లు, రైల్వేమార్గాలు దెబ్బతినిపోయాయి.

బ్రహ్మపుత్ర ఉపనదుల్లో వరదమట్టం తగ్గుతున్నట్లు తాజావార్త లందుతున్నాయి.

గౌహతికి చుట్టూ 20 మైళ్లలో వర్షాలు నిన్నటి నుంచి తగ్గడం లేదు.

ఒక్క సిబ్‌సాగర్ జిల్లాలోనే వరదల మూలంగా 45 వేల మంది నిర్వాసితులయ్యారు.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 13

బొంబాయి రైళ్ళ ప్రమాదానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మహారాష్ట్ర గవర్నరు ఆయన ఒక సంతాప సందేశం పంపిస్తూ ప్రమాదంలో గురియయిన వారికుటుంబానికి తన సంతాపం ప్రకటించవలసిందిగా తెలిపారు.

ఈ రైలు ప్రమాదంలో గురియయినవారికి దుర్మార్గపు ప్రమాద కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం సమావేశమయి సంతాపం వెలిబుచ్చింది.

రక్షణమంత్రి చవాన్, ముఖ్యమంత్రి నాయక్ ఈ సమావేశానికి హాజరయారు.

కేంద్ర రైల్వేచే నష్టపరిహారం ప్రకటన

ఈ ప్రమాదంలో మరణించినవారికి నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి కేంద్ర రైల్వే శాఖ 500 రూపాయలు నష్టపరిహారంగా ప్రకటించింది. గాయపడినవారికి 300 రూపాయలు యిస్తుంది.

మరణించినవారిలో ఎక్కువమంది స్కూలుపిల్లలు, మహిళలు వున్నారు.

ప్రమాదవార్త తెలియగానే రైల్వేమంత్రి పాటిల్ ఢిల్లీనుంచి బొంబాయికి హుటాహుటిని బయలుదేరి వెళ్ళారు.

కాంగ్రెస్ పార్లమెంటరీకార్యదర్శి సమావేశాని. కని పాటిల్ ఈ రోజుతమయము ఢిల్లీవచ్చారు

ప్రధాని, ఇందిరాగాంధీ, ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌లు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ టెలిగ్రామ్‌లు పంపారు.

ప్రమాదంలో గాయపడిన వారిని చేర్చిన సియాన్ హాస్పిటల్ ముందు విషణ్ణవదనాలతో వందలాది పురుషులు, స్త్రీలు తమ వారి గతి ఏమయ్యిందోనని ఆందోళనతో దారులు తీరి నిలబడి వున్నారు.

విశాలాంధ్ర

శ్రీమతి ఇందిరాగాంధి శుష్క ప్రియాలు

రూపాయి విలువ తగ్గింపు చర్యను దేశప్రయోజనాలదృష్ట్యానే తీసుకున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ ముఖాముఖి రేడియో ప్రసంగంలో, అంతకు ముందు చేసిన అనేక ప్రసంగాలలో సమర్థించుకున్నారు. ఈ ప్రసంగాలు దేశంలో పేళ్ళమీదలెక్క పెట్టగల్గిన కొద్దిమంది గుత్త పెట్టుబడుదారులకు, ఈ చర్యను భారతదేశం మీద రుద్దిన అమెరికా పాలకులకు సంతృప్తి కల్గిస్తున్నవి తప్పితే దేశ ప్రజల నెవరినీ సంతృప్తిపర చడంలేదు.

ఎందుకంటే ఈచర్యవలనకల్గిన ఫలితాలు ఈ 18 సంవత్సరాల స్వాతంత్ర్యకాలంలోఎన్నడూతెచ్చి పెట్టనంత ఘోరఅనర్థకాన్ని దేశానికి తెచ్చిపెట్టినసంగతిప్రజలు కళ్ళారా చూస్తున్నారు. స్వయంగా అనుభవించుతున్నారు.

రూపాయి తగ్గింపుచర్య వలన మొట్టమొదటకల్గిన దుష్ఫలితం దేశమంతటా ధరల పెరుగుదల, కేవలం దిగుమతిసరకులే కాదు, అన్ని సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల దైనందిన జీవితం మరింత దుర్భరంగా తయారైందని దేశం నలుమూలలనుండి అందుతున్న వార్తలనుబట్టి విదిత మౌతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రసంగంలో బహుపరాక్‌లు చాలా చెప్పారు. దిగుమతి సరకులకు సంబంధంలేని ఏ వస్తువు ధర పెరగవలసిన అగత్యం ఎంత మాత్రం లేదన్నారు. పరిన్నాళ్ళు అగత్యం ఉండేపెరిగినట్లా? తమకు సంబంధించిన సరకుల ధరలు ఏవీ పెరగకుండా చూస్తామని అనేక మంది బాధ్యులైన ఉత్పత్తిదారులు తమకు హామీయిచ్చారని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ హామీల ఫలితంగానేనా అమాంతంగా మార్కెట్లలో ధరలు మండిపోతూ, రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి? మనిషిరక్తాన్ని చవిచూడటానికిఅలవాటుపడిన తోడేళ్ళు, పెద్దపులుల వలె, ప్రజలను కొల్లగొట్టడానికి, వారి శ్రమఫలితాలను దోచుకొనడానికి అలవాటుపడిన, స్వార్థపర వర్గాల హామీలకు ఎంతవిలువ, ఎంత నిజాయతీ ఉంటుందో ఒక సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు కాదు రెండు దశాబ్దాలుగా ప్రజలు గ్రహించడం లేదా?

అంతేకాదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంత వరకు ఈ ధరలను అదుపులో పెట్టలేకపోయిందన్న విషయం కూడా ప్రజలకు తెలియని విషయం కాదు.

"ధరలు పెంచేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం సుమా! "అవసరమైతే అదనపు చట్టాలుచేసి అధికారాలు చేతబట్టుకోడానికి వెనుదీయం సుమా!" అని శ్రీమతి ఇందిరాగాంధి ఎంతో గాంభీర్యాన్ని నటిస్తూ చేసే పైపై బెదిరింపులు "లేస్తే మనిషిని కాదు సుమా!" అన్న సామెతను జ్ఞప్తికి తెచ్చే విధంగా ఉన్నాయి.

చట్టాలు లేకనా, దేశంలో ఇన్నాళ్లూ అడ్డూ అదుపూ లేకుండా ధరలు పెరిగిపోతూ వచ్చింది? ప్రభుత్వానికి తగినన్ని అధికారాలు లేకనా, దొంగ నిల్వలు, గుప్త ధనం నిల్వలు, బ్లాక్ మార్కెట్, యథేచ్ఛగా సాగిపోతున్నది? దేశరక్షణ చట్టాలు, డిటెన్షన్లు ఇవన్నీ తమ రాజకీయ ప్రత్యర్థుల మీద ప్రయోగించడానికేనా ఉన్నది. సంఘ వ్యతిరేక శక్తులమీద కదా?

అయితే ఇంతవరకు ఎంతమంది దొంగపర్తకులను, అధిక లాభార్జన పరులను గుప్తధనాధిపతులను డిటెన్షన్‌లో పెట్టారు? నెహ్రూ చెప్పినట్లు ఒక్క దొంగపర్తకునైనా బహిరంగంగా ఉరితీశారా? అందుచే శ్రీమతి ఇందిరా గాంధి బెదరింపులు కేవలం తాటాకు చప్పుళ్ళలాంటివి!

ధరల పెరుగుదలను ప్రజలే ప్రతిఘటించాలని శ్రీమతి ఇందిరా గాంధి మరో "విలువైన" మాట సెలవిచ్చారు. చాలా సంతోషించదగ్గ విషయం, అయితే ప్రజల ప్రతిఘటన ఏ రూపంలో ఉండాలని శ్రీమతి గాంధి అభిప్రాయం? ధరలు పెరగకుండా నిరోధించాలంటే" కానడం మానివేయండి. దొంగ వర్తకాన్ని అరికట్టాలంటే దొంగ మార్కెట్లో కొనకండి! ఆహార కొరత తీరాలంటే ఒక పూట అన్నం మానివేయండి" ఇత్యాది మార్గాల ద్వారానా? కాంగ్రెస్ పాలకుల ద్వారా ఇట్టి ధర్మోపన్యాసాలు, విని విని ప్రజల చెవులు తడికెలు కట్టాయి. జీవనవ్యయం పెరుగుదల కనుగుణ్యంగా వేతనాలు, అధిక ధరల ఎలవెన్సులు పెరగక ఈనాడు దేశంలోని మధ్యతరగతి ప్రజలు, పేద ప్రజలు కోటాను కోట్లు తమ జీవితావసర వస్తువులను కొనుక్కోలేక అలమటిస్తున్నారు. తమకు కావలసిన సరుకులనుకొనేశక్తి లేకకొనడమే విరమించుకుంటున్నారు.

కనీసం తమ ప్రాణాలు, తమ పిల్లల ప్రాణాలు, ఆరోగ్యాలు నిలబెట్టుకొనడానికైనా అవసరమైన తిండిగింజలు, పాలడబ్బాలు, సూనెలు మొదలగువాటిని కొనకుండా మానివేయాలంటే - ఆ విధంగా చెప్పే పాలక వర్గాన్ని, ప్రభుత్వాన్ని ఇక అధికారంలో కూచోనివ్వవలసిన అవసరం ప్రజలకు ఏమున్నది?

ఏమీలేదు. అదేతనాడు ప్రజలు తమ అనుభవం ద్వారా తెలుసుకుంటున్న విషయం. ఈప్రభుత్వం తమ కేదోఒరగబెడుతుందనుకున్న వారి భ్రమలుకూడా పటాపంచలు గాకా - ఈ ప్రభుత్వం తమ ప్రయోజనాల రక్షణకు నిలబడుతుందన్న విశ్వాసం పూర్తాసు సారంకాగా, ఇదివరకు వీధులలోకి రాని వర్గాలవారు చివరకు ప్రభుత్వోద్యోగులతోసహా మధ్యతరగతి ప్రజలందరూ, ధరల స్థిరీకరణ సాధించలేని ప్రభుత్వ చేతకానితనాన్ని నిరసిస్తూ దేశవ్యాపితంగా ప్రదర్శనలు జరుపుతున్నారు. అధికధరలకు, ఆహార కొరతకు వ్యతిరేకంగా బంద్ పుద్యమాలు దేశంలో ఉవ్వెత్తుగా సాగిస్తున్నారు.

బ్లాక్ మార్కెట్ దాళ్ల మీద ఎన్నడూ ప్రయోగించని పోలీసులను. సైనికులను, తమ మీద ప్రయోగిస్తున్నా లక్ష్యం చేయకుండా, వారితుపాకి గుళ్లకు బలియై మరణిస్తున్నా, బ్రతికి ఉండే తమ హక్కుకోసం పోరాడుతున్నారు.

అందుచే శ్రీమతి ఇందిరాగాంధి చెప్పినట్లు ప్రజల ప్రతిఘటన ఇది వరకు ఎన్నడూ కనివిని ఎరుగని సంత పెద్దఎత్తున దేశంలో ప్రారంభమయ్యే మాట నిజం. అయితే అది శ్రీమతి ఇందిరా గాంధి అనుకునే, ఉపవాసాలు రూపంలో కాదు. అధిక ధరలకు కారణమైన దొంగ వర్తకాన్ని, దొంగ నిల్వలను, అక్రమ లాభార్జనను, అందుకు కారణమవుతున్న దోపిడీ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసే రూపంలో జరిగి తీరుతుంది.

ఉత్పత్తిదారునికి - వినిమయదారునికి మధ్యగలదళారులను తొలగించకుండా, టోకు వర్తకాన్ని స్వాధీనం చేసుకోకుండా, దేశమంతటా వినిమయ సహకార స్టోర్సు నెలకొల్పి ప్రజలకు ఆహార ధాన్యాలు, సూనెలు, కిరోసిన్ సరసమైన ధరలకు అందిస్తామని శ్రీమతి యిందిరా గాంధి చెప్పేమాట బూటకం. ఇంతవరకు ప్రభుత్వం నెలకొల్పిన స్టోర్సుల బండారం ఏమిటో ఎస్. జి. వో తదితర సహకార వినిమయ స్టోర్సులు ఎందుకు దుర్గతిలో ఉన్నాయో అందరికీ తెలుసు.

అదేవిధంగా బ్యాంకులను జాతీయంచేయకుండా, గుప్తధనాన్ని వెలికితీయకుండా, చట్టవ్యాపారాన్ని నిషేధించకుండా, దొంగ నిల్వలను తత్ఫలితమైన కృత్రిమ కొరతను, తత్ఫలితమైన అధిక ధరలను అరికట్టడం అసాధ్యం.

ఈ చర్యలను తీసుకోడానికి ఇందిరా గాంధి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

దేశఆర్థిక వ్యవస్థనంతనూతమ గుప్పిటలో బంధించి దానిని నడిపిస్తున్న ఈ స్వార్థపరవర్గాల ఆటకట్టించడానికే ఇందిరా గాంధి ప్రభుత్వం తయారైఉంటే, ఓవర్ ఇన్‌వాయిసింగ్, అండర్ ఇన్‌వాయిసింగ్ మాయలపకీర్లైన గుత్త వ్యాపార వర్గాల చేతినుండి విదేశీ వర్తకాన్ని తొలగించి జాతీయం చేస్తే, ఈనాడు దేశఆర్థికపరిస్థితి విదేశీ మారకం సమస్య ఇలా విషమించేవి కావు. రూపాయి విలువ తగ్గించుకోవలసినదౌర్భాగ్య స్థితి ఏర్పడిఉండేదికాదు. ప్రపంచ బ్యాంకు షరతులకు, అమెరికా హుకుమ్‌లకు లొంగవలసిన అవమానకర పరిస్థితి ఏర్పడిఉండేది కాదు.

ఇందిరాగాంధి ప్రభుత్వ లొంగుబాటు, రూపాయి విలువ తగ్గింపుతోనేఅయిపోలేదనీ, ప్రపంచ బ్యాంకు పేరిట అమెరికా రచించిన "ఆర్థిక పరాధీన వ్యూహం"లో ఎత్తుగడలన్నిటిని ఒక్కొక్కటిగా అమలుజరపడానికేభారతప్రభుత్వం నిర్ణయించుకున్నదనీ తెలుస్తోంది. రూపాయివిలువ తగ్గింపు తదనంతర చర్యలపేరుతో దేశంలో పూర్తిగా కంట్రోళ్ళు తొలగింపు, ప్రభుత్వ రంగం కుదింపు, విదేశీ స్వదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాలకు అపరిమిత స్వేచ్ఛ - ఒక్కమాటలో స్వతంత్ర ఆర్థిక విధానానికి తిలోదకాలు-యిచ్చే తిరోగమనమార్గంలో ఇందిరాగాంధి ప్రభుత్వం నడుస్తూ ఉంది.

శ్రీమతి ఇందిరా గాంధి తమ రేడియో ప్రసంగంలో "ఇది ఈ మార్గంలో తొలిమజిలీ; లక్ష్యం ఇంకా చేరుకోవాలి; మనం కొత్త అధ్యాయం ప్రారంభించాం" అన్నారు. ఆ కొత్త అధ్యాయమే ప్రపంచ బ్యాంకు రచించిన "ఆర్థికాభివృద్ధివ్యూహం" శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ అశోక్ మెహతా వాషింగ్టన్‌లో చిక్కుకున్న పద్మవ్యూహం.

శ్రీమతి ఇందిరాగాంధి తమ రేడియో ప్రసంగంలో భారత ప్రజలకు హితోక్తులు, వాగ్దానాలు ఎన్ని చెప్పినా అవన్నీ క్రియారూపస్వభావమైనవి, నిరర్థకమైనవి అని వారికి తెలుసు. అందుచే వారికి మిగిలింది ఒక్కటే ఒకమార్గం. అది ఈ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించి ఓడించడం. అందుకే వారు భారత్ బంద్‌కు సన్నద్ధమవుతున్నారు. తమ శుష్క ప్రియాలతో ఇక ప్రజలను జోకొట్టగల్గుతామని శ్రీమతి ఇందిరాగాంధి అనుకొంటే అది కేవలం భ్రమ.

రూపాయి విలువ తగ్గింపు పరిణామాల గురించి పరిశీలించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికారి కమిటీని ఏర్పాటు చేయబోతున్నది.

అర్ధరాత్రిజరిగిన హత్య

— బ్లిట్ సౌజన్యంతో

కత్తిరింపులు

దోషులైన కేంద్ర మంత్రులు రాజీనామా యివ్వాలి

"రూపాయి విలువ తగ్గింపు విషయం గురించి తెరచాటున, తెరవెనుక జరిగిన విషయాలన్నిటిబట్టి ఇందుకు బాధ్యులైన వారు దేశ ప్రజలను, పార్లమెంటును మోసగించారనీ, ద్రోహం చేశారనీ, ఆర్థిక ప్రయోజనాలను నాశనం చేశారనీ తేలిపోయింది. ఈ ఆర్థిక, రాజకీయ అవరోధానికి కారకులయిన నిందితులు ఇద్దరూ ప్రభుత్వంనుండి రాజీనామా చెచ్చిటట్లు వత్తిడి చేయాలి. పార్లమెంటు అత్యవసరసమావేశం జరిపి, ఈ దోషు లిద్దరినీ విచారించాలి.

మొత్తం మంత్రివర్గాన్నే అభిశంసించకుండా ఆశోక్ మెహతా, సుబ్రహ్మణ్యంగార్లే రాజీనామా యివ్వాలని ప్రత్యేకించి ఎందుకు చెబుతున్నామని పాఠకులు అడగవచ్చు.

నేడు దేశంలో ఆహార, ఆర్థిక సంక్షోభాలు ఎర్పడటానికి, అందుకు కారకులైన ఈ యిద్దరిని నియమించడానికి ప్రస్తుత ప్రధానమంత్రి బాధ్యులు కారు. ఈ సంక్షోభం తన మంత్రులు శ్రీమతి ఇందిరాగాంధికి వారసత్వంగా లభించారు. శ్రీకృష్ణమాచారి మంత్రివదవినుండి వైదొలగేటట్లు ప్రధాని కాత్మ వత్తిడిచేసినప్పుడే ఈ రూపాయి విలువ తగ్గించాలన్న షరతును అమెరికా ప్రతిపాదించింది. అమెరికా గూడుపుఠాణీ అంతా ఈ ప్రతిపాదనతోనే అసలు ప్రారంభమైంది.

రూపాయి విలువ తగ్గింపు గురించిన ఒప్పందం అంతా వాషింగ్టన్‌లోనే రూపొందించబడింది. ఆహార ప్రణాళిక మంత్రులచే భారత దేశంలో అమలు జరుపబడింది. వీరిద్దరు కల్గించిన ఆర్థిక పత్తిపులకు ఇందిరా గాంధి ప్రభుత్వం లొంగిపోయింది. భూతలింగంవంటివారంచేతోద్యోగిబృందంలో నిండి ఉన్న బలహీనమైన కేంద్ర ఆర్థిక శాఖ దాసోహం అంది.

రూపాయివిలువతగ్గింపు దేశంలోనిప్రస్తుత దివాళాకోరు పరిస్థితిని ధృవపరుస్తున్నదని రాజాజీ అన్నారు. ఇది దివాళాకోరు తనాన్ని ధృవపరచుకోవడం కాదనీ, ఇదిఆర్థికదివాళాయేగాక ఆర్థిక విజ్ఞతకు రాజకీయ చైతన్యానికి, ప్రజా జీవితంలో నీతి నిజాయితీలకు కూడా దివాళా అనడంలో ఎట్టి సందేహం లేదు.

ఏ దృష్ట్యా జూచినా రూపాయివిలువ తగ్గింపు హేయకరమైన విషయమే. కానిఇంత కంటే హేయకరమైన విషయం దీనిని అమలులోకి తేవడానికి అనుసరించిన గూడుపుఠాణీ, పద్ధతి నిర్ణయం తీసుకున్న సమయం నిర్ణయాన్ని ప్రకటించడంలో అవలంబించిన వ్యూహం - గమనిస్తే ఇందులో ఎంతో కుతంత్రం, దుర్నీతి ఉన్నట్టు కనబడుతుంది. బాధ్యత కల్గిన ఏ ప్రభుత్వమూ ఇటువంటి పద్ధతులకు భాగస్వామి కాకూడదు.

ఇది మన దౌరకతో మనదేశ ప్రయోజనాలకు మన ఆర్థిక వ్యవస్థకు అనుగుణ్యంగా జరిగితేఈ సమస్యే వేరుగా ఉండేది. కాని ఇది హిట్లరు పద్ధతిలో జారీచేసిన హుకుమ్‌లా వాషింగ్టన్ ఆర్థిక వర్గాలు కారీ చేసిన ఉత్తర్వులను ఢిల్లీ లొంగిపోయిందని నగ్నంగా బైటపడింది.

రూపాయి విలువ తగ్గించడంమని చెప్పి, చెప్పిన ఆర్థికమంత్రి ఈనాడు ఇది ఆకస్మిక నిర్ణయం కాదని అంటున్నారు. మాన ఆర్థిక మంత్రి పదవి స్వీకరించకపూర్వం నుండి తాను ఈ విషయం గురించి ఆలోచిస్తున్నాననీ, ప్రణాళికామంత్రి తదితర సహచరుల సలహాలను తీసుకుంటూనే ఉన్నాననీ తెలియజేశారు.

అంటే దీనినిబట్టి రూపాయి విలువ తగ్గింపు గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తూనే ఉన్నదన్నమాట, కాని మూడు వారాల క్రితం ముగిసిన పార్లమెంటు సమావేశంలో పదివేల రూపాయి విలువ తగ్గింపు సమస్యలేనే హామీలు యివ్వడం జరిగింది.

పార్లమెంటువల్ల భయంలేనే ఆలోజ్జోక్తి అనిరంగా మోసంపరిహించి ఈచర్య జరపినట్లు కన్పిస్తూంది. అంటుచేత పార్లమెంటు తన గౌరవం నిలబెట్టుకోవాలంటే అత్యవసర సమావేశం జరిపి, ప్రజా ప్రయోజనాలపై ఈ మహాపచారం జరిపిన వారిని నిలబెట్టి విచారణ జరిపించాలి.

భారతదేశ విధానాల నిర్ణయ కేంద్రం న్యూఢిల్లీ నుండి వాషింగ్టన్‌కు చదిలి అయిపోయిందని ఇటీవల శ్రీ కృష్ణమీనన్ ఆరోపణచేసి సత్యము. అదిలేనిదేని ఆరోపణగా పలువురుఅగ్రహంచెలిబుచ్చారు. కానిశ్రీకృష్ణ మీనన్ చేసిన ఆరోపణ నిజమని ఇప్పుడు జరిగిన పరిణామాలు స్పష్టంచేయకమేగాక ఈ నిర్ణయం దేశ ప్రజల ప్రయోజనాలను కాక అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అనుగుణ్యంగా చేసినట్లు స్పష్టమవుతుంది.

ఈ చర్యకు బాధ్యులైన మంత్రులను, ఉద్యోగులను లొంగించి, ఈ లొంగుబాటు విధానాన్ని అరికట్టకపోతే అమెరికా నుండి ఇంకా ఇటువంటి హుకుమ్ అనేకం జారీ అవడం తథ్యమని వాషింగ్టన్ పలికి తెలియజేస్తున్నారు.

కాశ్మీర్ భవితవ్యం, మనదేశ భద్రత విషయంలో కూడా రాజీలు లొంగుబాట్లు జరిగే ప్రమాదం పరిస్థితిలుంది.

— బ్లిట్జ్ సంపాదకీయం జూన్ 11

అత్యవసరవస్తువుల స్టోర్లు యేర్పాటుకు ప్రభుత్వ యోచన

నాయక్ వెల్లడి

నాగపూర్, జూన్ 12

ధరలు మరీదీని అదుపులో పెట్టడానికి తీసుకొనే చర్యలలో ఒకటిగా, అత్యవసర వస్తువులను అమ్మే స్టోర్లను తెరవాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదనిమహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడిక్కడ పత్రికలవారికి ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రధాన మంత్రితో నేడిక్కడ సంభాషణలు జరిపిన తర్వాత ఈ విషయం చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో పర్యటించి, ఢిల్లీ వెళ్ళడానికి విమానంకోసం శ్రీమతి ఇందిరాగాంధి సోనాగడ్ విమానాశ్రయంలో పుంజగా శ్రీ నాయక్ ఆమెతో 45 నిముషాలపాటు సంభాషించారు.

కష్టమ్సు పరిశీలక బృందం మద్రాసు రాక

మద్రాసు, జూన్ 12

కష్టమ్సు శాఖకు సంబంధించిన పరిపాలనా నిర్వహణ, నియంత్రణ సమస్యలను కొన్ని ఎంచుకున్న కేంద్రాలలో పరిశీలించడానికి, పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. ఎన్. తివారి అధ్యక్షతను భారత ప్రభుత్వం నియమించిన కష్టమ్సు పరిశీలక బృందంవారు ఢిల్లీనుండి మధురై వెళుతూ నేడు ఇక్కడకు వచ్చారు.

ఈ బృందంలో శ్రీ తివారీగాక మరో యిద్దరు సభ్యులు గలరు. వారు ఇక్కడ నుండి మదురై బయల్దేరి వెళ్ళారు. అక్కడ నుండి వారు రామేశ్వరం వెళతారు. తిరిగి మద్రాసు సంగళవారం వస్తారు.

ఇంతకుముందు వారు బొంబాయి సందర్శించారు. మూడు హోటళ్లలో వారు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసిందని తెలుస్తున్నది.

హఠయోగి జలప్రవేశం

బొంబాయిలో ప్రదర్శన

బొంబాయి, జూన్ 12

నాలికి తడి అంటకుండా, నీటిపైన నడిచి తన హఠయోగ నైపుణ్యాన్ని ప్రదర్శించదలచిన సుప్రసిద్ధ హఠయోగి పుంగవుడు డాక్టర్ ఎల్. ఎన్. రావు అమాంతంగా జలప్రవేశం గావించాడు.

ఈ అపూర్వ ప్రదర్శన చిన్న బొంబాయి పరిసరాల్లోని అయన యోగాశ్రమంలో రెండువేల మంది ప్రముఖుల సమక్షంలో జరిగింది.

నాలుగు అడుగుల లోతున నీరు నింపి ప్రత్యేకంగా యీ ప్రదర్శన కోసం నిర్మించిన సరోవరంలోని నీటిపైన నడుస్తానంటూ బయలుదేరిన యోగి పుంగవుడు మొదటి అడుగు వెయ్యకుండానే నీటిలోకి జారిపోయాడు.

కొద్ది నిముషాల అనంతరం తడి గుడ్డలతో బయటకు వచ్చిన ఆయన, "మున్న నాకు కాస్తంత నుస్తి చేసింది. అందుకని గటిగా గాలి పీల్చలేక పోయాను. అది జరిగి వుండకపోతే చెలాన్‌లా నీటిమీద తేలిపోయి వుండేవాణ్ణి" అని సంజాయిషీ చెప్పాడు.

ఈ ప్రదర్శన దూద్దానికి మహారాష్ట్ర కానసనవ, కానన పంచాయతీ అధ్యక్షులు, పలువురు ప్రముఖులు వచ్చారు.

ఈ ప్రదర్శనను ప్రసారం చేసేందుకు ఇండియన్ టెలివిజన్ శాఖవారు పెద్ద యేర్పాట్లు చేశారు. అమెరికా మొదలైన కొన్ని విదేశ టెలివిజన్ కంపెనీల వారు కూడా వచ్చారు.

"జలప్రవేశ" ప్రదర్శనకు ముందు శ్రీ రావ్ కొన్ని గారడీ విద్యలు ప్రదర్శించాడు. కొన్ని యినుప చేపలు, గాజు పెంకులూ సమిలి మ్రింగాడు. వాటికి అనుపానంగా ఓ గుక్కెడు నైట్రిక్ ఆసిడ్ కూడా పుచ్చుకున్నాడు.

ఈ చిల్లర పల్లర ప్రదర్శనలన్నీ సవావుగానే జరిగి పోయాయి. కాని అపూర్వమంటూ గొప్పగా ప్రచారం జరిగిన అసలు ప్రదర్శనే అడ్డం తిరిగింది.

సింహళంలోని జకార్తా రాయబారి రాజీనామా

కొలంబో, జూన్ 13

సింహళంలోని ఇండోనీషియా రాయబారి మహమ్మద్ ఖాన్ ఫియా తన పదవికి రాజీనామా యిచ్చాడు.

ఖాన్‌ఫియా ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు. ఈ మధ్య ఇటీవల ఇండోనీషియాప్రభుత్వం వెనక్కి పిలిచింది. కాని కొద్దిరోజుంబిమ్మటనే తిరిగి పదవిలో నియమించింది. ప్రస్తుతం ఇండోనీషియాలో జనరల్ సుహార్తో యాజమాన్యానికొసాగుతున్న ప్రభుత్వం తీసివేసిన అనుగుడు రాయబారులలోఈయన ఒకడు. ఈయన జూలై మాసాంతానికి సింహళం వదలి వెళతాడు.

యూకపు శాంతికై సోవియటు పశ్చిమ జర్మనీల సహకారం

క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ నాయకుని ప్రకటన

స్టట్‌గార్ట్, జూన్ 12

జర్మనీ సమస్యమీద అభిప్రాయాలు కలియకపోయినా యూరపులో శాంతి స్థాపనకు పశ్చిమ జర్మనీ, సోవియటులో సహకరించుకో వచ్చునని పార్లమెంటులో క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు యూజెనీ గెరెస్టన్ మీయర్ స్టట్‌గార్ట్ రేడియోలో నేడు ప్రసంగిస్తూ అన్నారు.

సోవియటు ఇప్పుడు నిజంగా శాంతినే కోరుకున్నదన్న రాష్ట్రపతి అడెనోవర్ (మాజీ అధ్యక్షుడు) అభిప్రాయంతో తాను ఏకీభవిస్తుంటానంటూ గెరెస్టన్ మీయర్ ఇట్లా అన్నారు.

"ఇటీవలి కాలంలో రష్యా శాంతిపై పాడుబ్బాం ఇస్తూంది. కమ్యూనిస్టు చైనా యుద్ధ ప్రయత్నాలను ప్రతిఘటించ వలసుంటే సోవియటు యూనియనుకు జర్మనీ పూర్తిగా బలపరచి సహకరిస్తుంది. అయితే జర్మను సమస్యను పరిష్కరించే దందుకు సోవియట్ అనుకూలంగా వ్యవహరించి నప్పుడే పెకింగ్‌దుష్ట సోవియట్ అవలంబించే విధానాలను జర్మనీ రోధించటం పూర్తిగా సాధ్యం.

"ప్రపంచశాంతి సాధనకు జర్మన్ సమస్యా పరిష్కారం అవసరమే. అయితే శాంతిని స్థిరపరచడానికి దీనిని పట్టుకు జర్మనీ ఒక షరతుగా పెట్టడం సరికాదు" అన్నారు.

సింధీని జాతీయ భాషగా గుర్తించాలి

హైద్రాబాద్ సమ్మేళనం విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 2

సింధీ భాషను జాతీయ భాషలలో ఒకటిగా గుర్తించాలని, ఆ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో చేర్చాలని హైద్రాబాద్ సింధీ సమ్మేళన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రెండురోజులపాటు జరిగిన యీ సమ్మేళనం నేడు ముగిసింది. రెండు తీర్మానాలు ఆమోదించింది.

జెనీవా ఒప్పందం ఆధారంగా వియత్నాంసమస్యాపరిష్కారం

జరగాలని టిటో - షా సంయుక్త ప్రకటనలో డిమాండ్

బెల్గ్రేడ్, జూన్ 12

నానాటికి దిగనాసిల్లుతున్న ప్రపంచపరిస్థితి పట్ల, ముఖ్యంగా అగ్నేయాసియా పరిస్థితి పట్ల యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఇరాన్ రాజు మొహమ్మద్ రజాషా పహెల్వీ తమ ఆందోళన వ్యక్తంచేశారు.

ఇరాన్‌రాజు యుగోస్లావియాలోగతవారం రోజులుగా జరిపిన అధికార పర్యటన ముగిసిన సందర్భంలో నిన్నరాత్రి ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

1954 జెనీవా ఒప్పందాల ప్రాతిపదికపైన హత్తాయే. వియత్నాం సమస్య పరిష్కారం అవగలదని వారు యీ ప్రకటనలో తెలియజేశారు.

విభిన్న సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుతమూ, క్రియాశీలమూ అయిన సహజీవనమూ అపజయి జరిగినప్పుడే ప్రపంచంలో ఉద్రిక్తత సడలుకుంది అని వారు యీ ప్రకటనలో తెలియజేశారు. ఇరాన్, యుగోస్లావియాలమధ్య రాజకీయ, ఆర్థిక, రాష్ట్ర-సాంకేతిక రంగాలలో సంబంధాలను పెంపొందించుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.

షా నిన్ననే మొనాకో రాజధాని రాబకాకు బయలుదేరి వెళ్ళారు.

వి. వియత్నాం

అడకత్తెరలో చిక్కిన కీ ప్రభుత్వం

బౌద్ధులకు తోడు కాథలిక్కుల ఆందోళన

సైగాన్, జూన్ 13

ఒక చెంప బౌద్ధుల ప్రతిఘటన, మరో పైపు న్యాయంగా సైగాన్‌లోనే తన ప్రభుత్వం 'మెతకదనం' చూపుతున్నదని ఆరోపిస్తూ రోమన్ కాథలిక్ క్రైస్తవ మైనారిటీ ప్రాంతం లించిన అందోళన - యీ రెండింటి మధ్య సైగాన్ సైనిక ముఠా ప్రధాని 'కీ' పని అడకత్తెరలో పోకలా పరిణమించింది.

నిన్న సైగాన్‌లో పదివేలమంది కాథలిక్ యువకులు అమెరికన్‌లనూ, వారి ఉపగ్రహ సైన్యాలనూ, విరికినందలని దూషిస్తూ, పెద్ద విన్యాసం జరిపారు.

ప్రదర్శన అనంతరం జరిగిన ఒక పెద్ద బహిరంగసభను వుద్దేశించి ప్రసంగిస్తూ, క్రైస్తవ పర్వి ప్రముఖ నాయకుడొకాయన బౌద్ధుల ఆందోళనను కమ్యూనిస్టులు వెనుకనుండి నడిపిస్తున్నారని ఆరోపించాడు.

బౌద్ధుల సామూహిక ప్రార్థన

సైగాన్ నగరంలో ఒకచివరన క్రైస్తవ ప్రదర్శనలు జరుగుతుండగానే, నగరంలో చివర వున్న ఒక పెద్ద బౌద్ధ ఆరామంలో 6 వేల మంది భిక్షువులు సమావేశమై మౌన ప్రార్థనలు జరిపారు.

'ప్రభుత్వం నగరవీధుల్లో యిరు పక్షాల మధ్య సంఘర్షణలు జరక్కుండా, ఉక్కుశస్త్రాలు ధరించిన సైనికపోలీసులను రాపలా పెట్టింది.

రక్తాక్షరాలతో జాన్సన్‌కులేఖ

బౌద్ధుల ఆందోళనకు ప్రధాన కేంద్రమైన హ్యూనగర వీధుల్లో రోడ్లకు అడ్డంగా నిన్న పెద్ద సంఖ్యలో బౌద్ధ పూజా పీఠాలు, అఖండ జ్యోతులు ప్రత్యక్షమైనాయి. క్రీప్రభుత్వ అత్యాచారాలను నిరసిస్తూ యిద్దరు బౌద్ధ యువతులు తమ చేతివ్రేళ్ళను ఖండించి, తమ రక్తంతో అమెరికా అధ్యక్షునికి లేఖలు రాశారు.

కీ ప్రభుత్వానికి మద్దతు యిచ్చే తన విధానాన్ని అమెరికా విస్మరించాలని దీనూను చేస్తూ, ఉత్తరాది ప్రాంతంలో బౌద్ధుల ఉద్యమానికి ప్రముఖ నాయకుడైన థిక్ టిచ్వాంగ్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష నిన్న నాల్గవరోజుకు కొనసాగింది.

గెరిల్లాలతో పోరాటం

కాంబోడియా సరిహద్దున చేరువగా తమపై తంపడిన ఒక వియత్నాంగ్ పటాలాన్ని తమ సైన్యం ఓడించినట్లు, 93 గుర్తు గెరిల్లాల మృతదేహాలు తమ వారికి చిక్కినట్లు సైగాన్‌లోని అమెరికా సైనికాధికార్యాలయం నిన్న యిక్కడ ప్రకటించింది

వి. వియత్నాంలో

భూతలయుద్ధం తెలివి తక్కువ పని

జాన్సన్‌పై మిచిగాన్ రాష్ట్ర గవర్నర్ విమర్శ

న్యూయార్క్, జూన్ 18

మిచిగాన్ రాష్ట్రగవర్నర్ జార్జి రోమ్నీ నేడు ఒక టెలివిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ, కాస్తన్ వియత్నాం విధానాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.

1968 లో తిరిగి అధ్యక్షపదవికి జరిగే పోటీలో యితను రిపబ్లికన్ అభ్యర్థి కావచ్చునని అనుకుంటున్నారు.

అసియా ఖండంలో భూతలయుద్ధం తలపెట్టడం అంతటితెలివితక్కువపని మరొకటి లేదు. అక్కడి భూతల యుద్ధానికిగల పెద్ద తప్పు చేశాం. ఇప్పుడా సంఘర్షణ మన అదుపులోలేని స్థితికి పోయింది అని ఆయన అన్నారు.

వియత్నాం ప్రజలు కోరినమేరకు మనం అక్కడికి వెళ్ళామనేది ఒక్కటే, అక్కడ మనకి కన్పించే ఒకే ఒక సబబు. వైదొలగడం అనేది మరొక సబబు.

రేడియో

బుధవారం — జూన్ 15
శక 1888 ★ జ్యేష్ఠ 25

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య సంగీతం; 7-00 తె. వా; 7-15 హై. వలె; 7-45 హిందీ పాఠం; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హై. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై. రిలే; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతము; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 నేను నా కవిత - గిరిజామణి ప్రణయయాత్ర - విశ్వనాథ సత్యనారాయణగారితో పరిచయం; 8-00 ఒకరాత్రి - నాటిక; 8-30 చిత్ర తరంగిణి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-30 ఆంగ్లం; 9-45 అమృతవర్షిణి; 10-30 ఆం. వా; 10-35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 యమ. సీతారామాంజనేయారావు; 7-45 సితార్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 ఖయాల్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 మహిళా సమాజం; 1-30 ఆం. వా; 1-40 చిత్రపథి; 1-50 తె.వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 కన్నడపాటలు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం; 5-50 వద్యపఠనం; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా. ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వి. రిలే; 7-00 తె. వా; 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 చిత్రసీమ; 7-45 కాల చక్రం-జరుగుతున్న సంఘటనల ప్రసంగం; 7-55 విరాట సంగీతం; 8-00 వి. వలె; 8-30 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ.వా; 9-30 ఆంగ్లం; 9-45 సితార్; 10-00 ఉర్దూలో కార్యక్రమం; 10-30 ఆం.వా; 10-35 వాతావరణసూచన-జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప
339.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5-30 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము

విశాఖపట్నం
322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి.
42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-10 వాద్య సంగీతం; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.
60.12 మీ. (4930 కిలో సై.)
సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లం. 9-30 హై. ఎ. వలె; 9-45 యమ. సీతారామాంజనేయారావు; 10-30 హై.ఎ.వలె; 10-35 వాతావరణసూచన-జన గణ మన- సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె.వా;(193.5 మీటర్లపైగూడా); 7-15 సంగీతపంజరి; 7-30 సంగీతామృతం; 8-00 ఆం. వా; 8-15ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ వెయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన-ప్రసార సమాప్తి. 5-30 నుండి 6-40 వరకు 60.08 మీ.పైగూడ

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయవెయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన. స్థానికప్రకటనలు; 6-40 వయోలిన్; 7-00 తె. వా; 7-15 చిత్రతరంగ; 7-30 గీత మాలిక; 8-00 ఒక రాత్రి - నాటిక; 8-30 వాద్యగోష్ఠి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లం; 9-45 వాద్య సంగీతం; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

పాక్ కాంసీక విద్యార్థులకు భారత ప్రభుత్వం రు 511,800 లను మంజూరు చేసింది.

* * *

సుగ్గునపాలెం సీటిని అర్హత చివరకు పదుపుకొనుని పి. ఉర్జు. డి. కార్యదర్శి శ్రీ నుండింహారావు తెలిపారు.

చీరాల ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్‌పై సి.ఎల్.నారాయణదుష్ప్రచారం

ఆరోపణలన్నీ కేవలం నిందలని ఖండిస్తూ యూనియన్ కార్యవర్గ ప్రకటన

చీరాల, జూన్ 10

చీరాల ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్‌పై, లోగడ యూనియన్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ సి. ఎల్. నారాయణ కావిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, యూనియన్ కార్యవర్గం, అయనపేర బహిరంగ లేఖ రూపంలో ఒక ప్రకటన చేసింది.

అందులో యిలా వుంది:

మే 2వతేదీసాయంత్రంజరిగిన మా యూనియన్ వర్కింగు కమిటీ సమావేశంలో మీకీ బహిరంగలేఖ వ్రాయాలని నిర్ణయం జరిగింది. 1963 ఫిబ్రవరిలో రాజీనామా ఇచ్చి మీ అంతట మీరుగా మా యూనియన్‌నుండి బయటికిపోయారు. కాని 1965 సీజనులో తిరిగి మా యూనియన్ వ్యవహారాలలో జోక్యం పెట్టుకోకుండా ఉండలేక పోయారు. వరుసగా యూనియన్ విచ్చిన్న కార్యకలాపాలు ప్రారంభించారు. వ్యక్తిగతంగా మీపేరుతో కరపత్రం వచ్చింది. కంపెనీ గేటువద్ద పోటీ మీటింగులున్నాయి. ఆ తరువాత మహారు 3 లక్షల పెట్టుబడితో నడుస్తున్న కార్మికుల సొసైటీ మీ కంటబడి, ఆకర్షించబడ్డారు. దానిని పట్టుకుందామని భగీరథ ప్రయత్నాలు చేశారు. కార్మికులలో కొందరిని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకొన్నారు. సొసైటీ ఎన్నికలు జరపడానికి రెండుసార్లు సమావేశాలు జరిపితే స్వయంగా దగ్గరుండి ఎన్నికలని పూర్తికాకుండా గలాటాలు లేవదీశారు. ఎన్నికలు జరిగిన తర్వాత నూతన డైరెక్టర్ల బోర్డును రద్దు చేయించడానికి పథకానికి పట్టారు. అందులో ఇద్దరు డైరెక్టర్ల మీద తప్పుడు కేసులు పెట్టి ప్రభుత్వంచేత బేడీలు వేయించాలని చూచారు. పాపం? మీరు ఎన్ని విధాల్ని ప్రయత్నాలు సాగించినా కార్మికులు మీ అటలు సాగనివ్వలేదు. ఇక లాభంలేదని అప్పట్లో చప్పుడి పూరుకొన్నారు మీరు. యీ సీజను ప్రారంభమునుండి తిరిగి మీ మామూలు పనిని ప్రారంభించారు.

కొద్దిరోజుల క్రిందట కారంచేడు గేటు వద్ద జరిపిన బహిరంగసభలో మీ నోటికి వచ్చినట్లు మాట్లాడారు, మాతనంగా నిర్మించు కొన్న మీ దాబా సమావేశాలకు కేంద్రమైంది. ఇటీవల కంపెనీ బేబరు షెడ్డులో కొద్దిమంది కార్మికులతో ఒక సమావేశం జరిపారు. యూనియన్ నుండి చీల్చిన కొందరిపేర్లతో ఒక కరపత్రం పంచిపెట్టారు. తమరు ఆహ్వానసంఘ అధ్యక్షులుగావుండి 4వ తేదీన స్టేటు యూనియన్ నాయకులను సన్మానసభ అంటూ ప్రకటించారు. స్టేటు యూనియన్‌లో భాగమైన చీరాల యూనియన్‌ను ప్రక్కకు నెట్టి, యీ సభ జరపటంలోనే మీ చీలిక స్వభావం ఎవరికైనా అర్థమౌతుంది. ఆ సభ కూడా సంప్రదాయంగా యూనియన్ మీటింగులు జరిపేకంపెనీ గేటువద్ద స్థలంలో జరపడానికి సాహసిస్తున్నారు.

1963 ఫిబ్రవరి 1 వ తేదీన మీ అరతట మీరుగా యూనియన్ కార్యవర్గి పదవికి రాజీనామా యిచ్చిపోయారు. జనవరి 18 వ తేదీన మీరు అంగీకరించిన ఒక ఎగ్రిమెంటు పరికంగా చీరాల కార్మికులకు బదిలీలు లేకుండాపోయాయి. యూనియన్‌లోని ఏ ఒక్కరికి చెప్పకుండా మీరుచేసిన యీ పనికి కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగింది. ఫలితంగా కార్మికులకు ముఖం చూపడానికి భయపడిన మీరు, పదే పదే రమ్మనమని కోరినా రాలేనని తప్పుపన్నారు. క్లిష్టమైన పరిస్థితులలో కార్మికులను వదలివేసి మీరోప మీరు చూచుకొన్నారు. తిరిగి యిప్పుడు దొడ్డి దారిని యూనియన్‌లో జొరబడాలని చూస్తున్నారు. అందుకు మీరు ప్రస్తుతమున్న యూనియన్ నాయకత్వాన్ని ఏదో విధంగా మిమరించాలని బయటికి వచ్చారు. మా యూనియన్ కార్యదర్శి మేనేజిమెంటుకు ఏజేంటో లెటర్లు వ్రాశాడని గాలిని ప్రోగుచేసి ప్రచారంలో పెట్టారు. మాకు తెలియకుండా మా కార్యదర్శి వ్రాసిన లెటర్లు ఏమీలేవు. కానియెవరికి తెలియకుండా గట్టు తప్పుగా మేనేజిమెంటుకు మీరువ్రాసిన లెటర్లు మాత్రం కార్మికులందరికి ఒక బొట్టుగా తెలిసివచ్చాయి. 1962వ ఇది పిలుగా తీసుకొన్న 72 మంగ కార్మికులకు క్యాజువల్ లేబరుగా మీరు వ్రాసిన లెటర్లతో బయటపడ్డారు. ఫలితంగా 1963 తో వారికి పనిలేదని చెప్పివేశారు. మీరు చేసిన తప్పుకు కార్మికులు, నాయకత్వమూ అవస్థ పడవలసి వచ్చింది. హరిజన నెల మధ్యలో కంపెనీలోని కార్మికులు 4 రోజులు కాఫీ, టిఫిన్ మానివేసి తమ అసమ్మతిని ప్రదర్శించారు. పయస్సు మీరిన శ్రీ అంబోతుల నారాయణ సత్యాగ్రహానికి నోటీసు యిప్పుడు తప్పలేదు. 72 మంది పనికొరకని మేము ఒక ప్రక్క అవస్థపడుతూవుంటే అదేసమయంలో మీరు కంపెనీగేటువద్ద పోటీమీటింగు పెట్టారు. 72మంది కార్మికుల్ని పనిలో చేర్చిండగలిగితే ఈ నా దున్న నాయకత్వాన్ని నా ఇష్టాలమీద కెక్కించుకొని ఊరేగుదామని బహిరంగంగా మీ నోటితో సెలవిచ్చారు. 72 కార్మికులను పని కల్పించబడింది. అయినప్పటికి మీ ఇష్టాల మీదికి పడ్డారులు ఎక్కించుకొనడం పోయి, మా ఇష్టాలెక్కి త్రొక్కాలని ప్రయత్నించారు. మీ నోటి మాటలు మీరు మాత్రం వ్యతిరేక అర్థం ఇస్తూంటారు కాబోలు. ఎఫ్.డి.ఆర్. ఇష్టదుపేక్షలు నాన్ సీజనులో ట్రాలీలు లాగుతూ సుమారువాని యిచ్చిన మరో లెటరును గురించి యిప్పుడే చెప్పకుండున్నారు. ఇటీవల యింకొక సంగతిమాకా బయటపడింది. యఫ్.డి.ఆర్. 2 వారిని పర్మినెంటు చేయాల్సివస్తే, యఫ్. డి. ఆర్. గా మాత్రమే చేస్తామని చెప్పారు. ఆరేమి అన్యాయమని అడిగితే యింకు ఆంగీకరిస్తూ మీరు వ్రాసిన లెటరును చూపారు. మీరుచేసిన యీతప్పును ప్రస్తుత మున్న నాయకత్వం కొంతపరకయినా సరి చేయగలిగింది.

మా యూనియన్ కార్యవర్గి కంపెనికి అనుకూలమన్నట్లుగా నిందా ప్రచారానికి దిగారు. మా కార్యవర్గి సంగతి ఏమోగాని మీ విషయంలో మాత్రం యథార్థమని తేలుతుంది.

మీరు లారీయజమానులుగా వున్నప్పుడు జరిగిన ఒక సంఘటన మా దృష్టికి వచ్చింది. లారీ డ్రైవర్ల జత దొంగ హర్కెట్టులో రు. 775-00 అమ్ముతుండగా రు. 275-00 లకు మీకు కంపెనీనుండి వచ్చాయి. ఆ డ్రైవర్లను మీ యింటికి చేర్చిన పెద్దమనిషి బచ్చిగంగా చెపుతున్నప్పుడు మేము నమ్మకుండా ఉండేదెలా? నిజమైన కార్మిక నాయకుడుగా నీవు దీనికి సంతాయిషీ యిచ్చుకొనక తప్పదు. మరొక జతకు ఆ పెద్దమనిషినే గుంటూరు అఫీసుకు పంపితే నీలు కాలేదని చెప్పక్కు వచ్చారు. ఒక్క డ్రైవర్ జతలోనే నీకు రు. 500 అదా చూపిన పేనేజిమెంటుకు మీకు వున్న సంబంధమేమిటి? ఎవరికో స్వార్థముందని మీరు తప్పెట వాయించినంత మాత్రాన మీకాని స్వార్థం మూతపడుతుందా? గతంలో 2, 3 సంవత్సరాలు మీకు కార్మికులకు ఒక స్ట్రోప్పు నడిపారుకదా. ఈనాటి కయినా దాని లాభ నష్టాలు కార్మికులకుచెప్పినపాపానపోయారా? ఇప్పా 1 కి కనీసం 2 రూపాయలయినా లాభం పుంటుందికదా, స్ట్రోప్పు లాభ మేమయిందో పెదమాళ్ళ కెరుక-యీనాటికి షేరుధనం యివ్వనివారు కూడా వున్నారే. పాపం వారు మీ రసీదులు చేతబట్టుకొని మా ద్వారాలు అఫీసు చుట్టూ తిరుగుతున్నారే. అసలునుకూడా తినివేస్తే ఎలా? ఈనాటికి కయినా మీరాస్ట్రోప్పు భాగోతం బయట పెడితే కార్మికులు సంతోషిస్తారు. డబ్బు విషయంలో మీరున్న ఆకాంక్షకుయిదిమరొకవార్తాణం. మీరుడాబా కట్టుకుంటూనిమెంటు చాలలేదని, ఒకటికి పదిసార్లు యూనియన్ ఆఫీసుచుట్టూ తిరిగి 10 బస్తాల సిమెంటు బదులుగా తీసుకు పోయారు. 4 నెలలనుండి మా అవసరానికి తిరిగి యివ్వమని అడుగుతుంటే ఇంతవరకు యివ్వని కారణం ఏమిటి! నీవు ఇవ్వవలసిన బాకీని మేము వసూలు చేసివేతే, ఆడబ్బు పెట్టి సిమెంటుకొని యిస్తానంటూనా? ఒకసంస్థ వద్ద, పెద్దమనిషిగా మర్యాదతో పుచ్చుకొన్న సిమెంటు యివ్వటానికి మెలికలు పెట్టే నరిపోతుందా? మీ పదుపుకయిన ఆ పద్ధతి మంచిదని అనుకుంటున్నారా?

దీపు కడలూరు జైలులో వుండగా, జబ్బు చేసిన నీ భార్య ప్రభుత్వ ఆస్పత్రిలో పుంచి కార్మికులవద్ద చందాలు వసూలుచేసి మీ కుటుంబానికి యిచ్చినవారం మాలో వున్నాం. అప్పుడుమీకున్న ఆస్తిఎంత? ఈనాడుమీదున్న దెంత? అన్నీకలుపుకుంటే ఒకలక్షదూపాయల యజమాని వయ్యావుగదా. ఎప్పుడూ కార్మికసేవలోనే కాలంగడిపిన మీరు, యింత ఆస్తిని ఎప్పుడు ఏ విధంగా సంపాదించారు? నీకంట్లో దూలాలు పెట్టుకొని, ఎదుటివాని కంట్లో నలుసులు వెతికినట్లుగా వుంది మీపని. నీ వ్యక్తిగత జీవితం మాకు అనవసరం. కాని కార్మికులకు, యూనియన్‌కు సంబంధించిన పై అంశాలకు సంజాయిషీ యివ్వక తప్పదు. తోట మాలిగా యూనియన్‌ను ఏదో పెంచానని చెప్పుకుంటున్నారు. మీరు పెంచుకున్నది మీ ఆస్తి పాస్తులు మాత్రమే కాని, మీరు యూనియన్ నుండి పోయిన యీ మూడేండ్ల మైనిలువలాలలో మేముమాత్రం మాయూనియన్ ఆస్తిపాస్తులు పెంచుతున్నాం. యూనియన్ ఆఫీసుకు ఒక పంచి భవనాన్ని కట్టించుకున్నాం. అందులో కరెంటు, టెలిఫోను, మైకు పగయిరా ఒక బొకటిగా వస్తువులను అమర్చి వుంచున్నాం.

ఇంతకీ అసలు విషయం ఏమంటే, మీ యూనియన్ విచ్చిన్న కార్యకలాపాలు మానివేయండి. నిందలు, అబద్ధాలు ప్రచారం చేసే మీ దుకాణాన్ని మూసివేయమని కోరుతున్నాం.

మేనేజిమెంటుతోయూనియన్ ఎగ్రిమెంటు పూర్తికావస్తోంది. కార్మికులమీద ప్రత్యేకంగా మిషన్‌రూం కార్మికులమీద పనిభారం పెరిగింది. రాత్రిషిఫ్టు గంటలు హెచ్చడంతో వారి పని సమర్థత దుర్భరమయింది. సరుకు లన్నింటి ధరలు చుక్కలంటుతూ కార్మికుల నిజజీతాలు పడిపోయాయి అందుకని కనుపుకోవటం పెరగాలని, రిక్షాలయ్యేవరకున్న 55 నుండి 60 కి పెంచాలని, బోనసు, హాలిడేల్లు పెరగాలనే ముఖ్యమైన కోర్కెలమీద అంగీకారము పెంచుకున్నాం. ఈ సమయంలో మీ యూనియన్ విచ్చిన్న కార్యక్రమాలుసాగడమంటే, కార్మికులు ద్రోహం కల్గించడమే అవుతుందని గుర్తుకండి. కార్మికులలో ఐక్యత ను పెంపొందాలని కోరుతున్నాం.

మంగళగిరి హోటల్ కార్మికుల నిరశన

మంగళగిరి, జూన్ 12

మంగళగిరి కాఫీ అండ్ మీల్స్ హోటల్ వర్కర్సు యూనియన్ తమపై పెరుగుతున్న కార్మికులు ఇటీవలఉపయోగం నుండి సాయంత్రంవరకు నిరాహారదీక్ష జరిపారు.

మూడో 25 శాతం చేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ అమలుజరపాలని హోటల్ యజమాన్యాన్ని ప్రత్యేక మేజోర్డినేటింగ్ మేనేజరుగా కార్మికులు కోరుతున్నారు.

(పి. పి.)

కాళహస్తిలో రిక్షాకార్మికుల నిరసన ప్రదర్శన

కాళహస్తి, జూన్ 9

కాళహస్తి పట్టణంలో దాదాపు నాలుగు వందల రిక్షాలు తిరుగుతుంటాయి. అయితే ఇంతపరకు లైసెన్సు పద్ధతి ఇక్కడ అమలులోనికి రాలేదు.

ఇటీవలగా స్థానిక పోలీసులు రిక్షా కార్మికులపై వీటికి మాటికి ఏవేవో కేసులు పెట్టడం పరిపాటయిపోయింది. ఇటీవల ఒకమైలు దూరంలోవున్న టూరింగు సినిమా నుండి పోలీసులను, వారి సుబుంధీకులను రిక్షాల్లో ఉచితంగా తీసుకురాలేదని పగకొద్దీ మరీ కేసులు అధికంగా పెట్టేందుకు తలపడ్డారు.

ఇంతపరకు రిక్షా కార్మికులు సంఘటితమై యూనియన్ నిర్మించుకోక పోయినా పోలీసులు అవలంబిస్తున్న అమానుష వైఖరిని ఎదుర్కొనేందుకు దృఢ దీక్షతో కార్మికులందరూ స్థానిక కార్యకర్త నాయకుడు శ్రీ సి. వెంకటప్పయ్య నాయకత్వాన సంఘటితమైనారు. 5 వ తారీఖు పురస్కరించి ప్రతి రిక్షాకూడా విజయవంతంగా సాగిన ఈ నిరసన ప్రదర్శనలో చేరింది. ప్రదర్శనకు ముందు, పట్టణ కార్మిక నాయకుడు శ్రీ సి. వెంకటప్పయ్య నడుస్తూండే 'పోలీసు జులుం' సంగతి, 'రిక్షాకార్మిక బక్కత వర్ధిల్లాలి' అని నినాదాలు యిస్తూ దాదాపు నాలుగు వందల రిక్షాకార్మికులు రిక్షాలతోసహా అన్ని వీధులు పూర్తిగా నడిచారు. ఏనాడు లేని బక్కత - సంఘటిత శక్తి రిక్షాకార్మికుల్లో కాసారవడం అపూర్వంగా తోచింది. (ఏ వి.)

ఒంగోలులో కిరసనాయిల్ కొరత

ఒంగోలు, జూన్ 8

ఒంగోలులో కంట్రోలు దరకు అమ్మే వర్తకులు కిరసనాయిలు సక్రమంగా పంపిణీ చేయని కారణంగానూ, బ్లాకులో పీపా కిరసనాయిలు 0-75 మొదలు రూపాయి వరకు అమ్ముతున్నారు. కిరసనాయిలుతో నీళ్ళు కూడా కలిపి చేస్తున్నారు. డబ్బు కిరసనాయిలు రు. 12-50 లు మొదలు రు. 14 ల వరకు అమ్ముతున్నారు. కంట్రోలుకు అమ్మే వర్తకులు వారి యిష్టం వచ్చినప్పుడు ఒక గంట సేపో, లేక అరగంటసేపో పోసి అయిపోయిందని చెప్పుచున్నారు. గంటల క్రమాన్నికూడా చేపట్టాలి. పల్లె వాతావరణాన్నికూడా బాగుచేసేందుకు కృషిచేయాలి.

ఆనాడే పని ఇబ్బందులు కొంతవరకైనా తొలగుతాయి.

పల్లెనుంచి దగ్గర పట్టణానికి మంచి రహదారి సౌకర్యం, బస్సు సదుపాయంవున్న పల్లెలో నివసించు ప్రజలు. అక్కడికి త్వరగా పట్టణం చేరడానికి వీలవుతుంది.

ప్రభుత్వం సాగనేయవలసిన పున్న భూములన్నీ పేదవారి కిచ్చి ఆయా చోట్ల వ్యవసాయాభివృద్ధికి ప్రోత్సహించాలి. సస్యశ్యామలమైన మన దేశానికి ఇరోధికంగా ప్రాణెక్టులు, ఫ్యాక్టరీలు నిర్మించుకుంటూ వాటిల్లో రాష్ట్ర దేశాలు పాటించవుండా, అర్థతుప్రాముఖ్యమిస్తూ నాశనాన్ని, నాశాతి అవ్వనుంచివిత్తం లేకమొత్తంధారతీయులు, భారత దేశం ఒక్కటే అన్న అభిమానం మన దేశాభివృద్ధికి సాయపడాలి.

మనని మోసంచేసే, విదేశీ స్నేహితిదారులకి మన పరిశ్రమలలో స్థానం కల్పించకూడదు. మనకి నిజమైన మిత్రదేశాలనుంచే మనం సాయం పొందాలి. మనం ఏ విధంగానూ సామ్రాజ్యవాద దేశాలకు లొంగి వారి చేతిలో కీలుబొమ్మలం కారాదు.

విదేశాలలో యెప్పుడు ధరలిచ్చి అనేక సరకులను మనం అనవసరమైన వాటినికూడా కొంటున్నాం. మనఖర్చు మర్యాదకి మనఆర్థిక వనతికి ప్రయోజకరమైన సరకులని అంగీకరించి విదేశాల సహాయం మనం కోరకూడదు. అలాంటి అభివృద్ధి నిరోధకశక్తులు మనదేశంలో వున్నవారి ఆటలు ప్రభుత్వం, ప్రజలు సాగనీయ కూడదు. మనదేశంలో వున్న విదేశీ పెట్టుబడిదారులని వెంటనే లొంగించి, మనకృషి, మనసంపద మనదేశస్థులకే చెందేలా చూడాలి. కృషి ఒకరిది, ఫలితం ఒకరికి కానప్పుడే ప్రజా జీవితం సుఖవంతం అవుతుంది. అనాడు ఈ కపటు లుండవు.

ఈతి బాధలు

(3 వ పేజీ తరువాయి)

తరవాతి క్యూలో నిలబడి కిరసనాయిలు లేకుండానే నిరాశతో జనం వెళ్ళవలసివస్తున్నది. కిరసనాయిలు కొరత ఏర్పడితే ధ్లాపరో అమ్మటానికి ఎంత అయినా ఎవ్వరునుండి వస్తున్నది? కంట్రోలుకు పోనే వర్తకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా, లేదా అని అధికారులు ఎప్పుడూ తనిఖీచేయని కారణంగా, వ్యాపారస్తులు వారిష్టం వచ్చినట్లు అమ్ముకుంటున్నారు. (వి. వి.)

చిరుమర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పాపిరెడ్డి ఎన్నిక

మిర్యాలగూడెం, జూన్ 10

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా చిరుమర్తి గ్రామ పంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పై. పాపిరెడ్డి సర్పంచ్‌గాను, శ్రీ పోరెడ్డి రసాపిరెడ్డి ఉపసర్పంచ్‌గాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ గ్రామ పంచాయతీలో చిరుమర్తి, పాములపాడు రెండు రెవిన్యూ గ్రామాలు 9 సీట్లు కలవు. లోగా హైకోర్టు స్టే వలన ఎన్నికలు ఆపివేయబడినవి. గతంలో పాపిరెడ్డిగారే సర్పంచ్‌గావుండి, ఉచితంగా తాను 2 యకరములు భూమి నిచ్చి ట్రైబ్రమరిహెల్త్ సెంటర్, పశువుల ఆస్పత్రి, కమ్యూనిటీహాల్, పాఠశాల, లేడీటీచర్స్ క్వార్టర్స్, రోడ్లు, మంచినీటి బావులు, మురికి కాల్వలు, ఇందిరమ్మకోర్డ్స్ మున్నగు అనేక నిర్మాణములను పూర్తిచేయించి, మిర్యాలగూడెం పంచాయతీ సమితిలో పదునారు సంవత్సరములు ప్రథమ ఉపాధ్యక్షతనిచ్చి పొందారు. నల్లగొండజిల్లాలో గణనీయమైన అభివృద్ధిని సాధించిన గ్రామపంచాయితీల్లో ఒకటి.

పాపిరెడ్డిగారు కొద్దివయస్సులోనే ఆంధ్ర మహాసభలో చేరి నైజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో దళ నాయకుడుగా వుండి, చెరువుపల్లి దొరల, స్థానిక పెత్తందార్లను సబ్బు పిచ్చిరెడ్డి, బి. లక్ష్మిరెడ్డిగార్ల దొర్జన్యాలను అణచివే పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. పోలీసు దర్యాప్తు తర్వాత యూనియన్ పోలీసులచేత చిక్కి, చేతి వ్రేళ్ళకు సంకెళ్ళు కొట్టబడి, నానాచిత్ర హింసలను గురిచేయబడి, చివరికి 3 సం॥లు జైలుకు వెళ్ళి వచ్చారు. అనేక పర్యాయాలు హౌజులపాటి కాంగ్రెసు గూండాలు దాడులు గావించి తంపటను ప్రదర్శించారు. 1962 జనరల్ ఎన్నికలలో ప్రస్తుతము హర్కిన్సిస్టు పార్టీ నాయకుడయిన దళ్లా సీతారాంరెడ్డి మిర్యాలగూడెం నుండి ఎం. ఎల్. ఎ. గా పోటీచేయగా, అన్నివిధాలా వారికి లోబ్జనుటయే గాకుండా యూనిగిరిపల్లికి పోలింగు ఏజంటుగా ఎవరూవెళ్ళుటకు సిద్ధపడకుండగా, తాను వెళ్ళి కాంగ్రెసువారి రౌడీయజమానుగురి అయినాడా, పార్టీకి మెజారిటీ ఓట్లు వచ్చుటకు దోహదినాడు. చివరి తర్వాత హరిజన నీతారెడ్డిగారు సమితి అధ్యక్షులుగా రావాలని ప్రయత్నించిన వారిలో ప్రముఖుడు.

కాని గత సంవత్సరం పీ మిరెడ్డి సరళంహోరెడ్డి, నందాల శ్రీనివాసరెడ్డి, దళ్లా సీతారాంరెడ్డి, అదిరెడ్డి మున్నగు హర్కిన్సిస్టుపార్టీ నాయకులు బహిరంగసభకు వెళ్ళి పాపిరెడ్డిగారిని, కమ్యూనిస్టుపార్టీని దూషించగా, గ్రామ ప్రజలు మండలించి తమ బుద్ధిచెప్పగా వెళ్ళిపోయారు. అనాటి నుండి వారు మిత్రులు మన్నుతూ వచ్చారు. లోగా మన్ని కమ్యూనిస్టు వ్యతిరేకిగా వుండా పన్నుచ పెత్తందార్ల బంధువు సబ్బుపాములింగారెడ్డి హర్కిన్సిస్టు పార్టీకిస్తిరిగుపోవు. కమ్యూనిస్టుపార్టీపైనగల గుడ్డిద్వేషంతో నాయకత్వం అప్పజెప్పినారు. తిరిగి ఎన్నికలు సమీపించినతర్వాత గ్రామాభివృద్ధిపథంలో పాములపాడు 5 సీట్లు ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుట పంచివని కొందరు గ్రామపెద్దలు, తటస్థులు సూచింపగా, అందుకు కమ్యూనిస్టుపార్టీవారు అంగీకరించారు. కానిహర్కిన్సిస్టుపార్టీవారు, కాంగ్రెసువారు కలసి కమ్యూనిస్టుపార్టీకి ఒక హరిజన సీటు ఒక మహిళాసీటు రెండుమాత్రమే యిచ్చి, మూడు జనరల్ సీట్లు తమరే కావాలని మొండిగా వాదించారు. మొత్తం మీద పాపిరెడ్డి రాసుకుపడుట కుట్రలు పన్నినారు. సద్భావస్థులు కూడా లేచి వెళ్ళిపోయారు.

ఆ తర్వాత వారు చల్లా సీతారాంరెడ్డి నాయకత్వాన కాంగ్రెసువారి ఇండ్లకు, పెత్తందార్ల ఇండ్లకువెళ్ళిఒప్పందానికివచ్చిబతిమాలగా చివరివరకు ప్రచారం కొనసాగించారు. కమ్యూనిస్టు పార్టీ 7 సీట్లకు పోటీచేసి 5 సీట్లను గెలుచుకొని (947) ఓట్లను సంపాదించింది. హర్కిన్సిస్టుపార్టీవారు 5 సీట్లకు పోటీ చేసి, ఒక సీటుతెచ్చుకొని 278 ఓట్లను తెచ్చుకున్నారు. కాంగ్రెసువారు 5 సీట్లకు 3 సీట్లు వచ్చినవి. కేవలం నియోజక వర్గములో పోటీ పార్టీవారు పార్టీ అభ్యర్థిని ఓడించు నిమిత్తం తమ అభ్యర్థిని నిలబెట్టగా 11 ఓట్లు మాత్రం వచ్చి డిపాజిట్‌కోల్పోవటం జరిగింది. కానివారి విచ్చిన్నకర వైఖరి వలన ఓట్లు చీలిపోయి పార్టీ అభ్యర్థికి 96. కాంగ్రెస్ అభ్యర్థికి 99 ఓట్లు వచ్చినందున పార్టీ అభ్యర్థి కేవలం మూడు ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

మొదటి నుండి ప్రజాదీక్షలుగా వుండా ప్రస్తుతం పాపిరెడ్డిని ఓడించుటకు ఏ గడ్డి అయినా తినుటకు సిద్ధపడుతూ వున్న సబ్బు పిచ్చిరెడ్డి, బి. లక్ష్మిరెడ్డిగార్లతో హర్కిన్సిస్టు పార్టీవారు మరికొందరు చిరుమర్తి కాంగ్రెసు కొండ జానయ్య గెలిచినా పట్టాలేదనాని, పాపిరెడ్డి మాత్రం గెలుచు మాకుమని ప్రచారం చేసినారు. ఆంధ్ర మహాసభల నాటినుండి ప్రజాసేవ చేయుచున్న పాపిరెడ్డిని ఓడించుటకు పన్నిన పేపమైన ఎత్తుగడలు స్వయంగా సీతారాంరెడ్డి నాయకత్వం వహించినందులకు చుట్టుపట్ల గ్రామాల ప్రజలు, యువజనులు అంతా అసహ్యించుకొనినారు. అధిక సంఖ్యలో విభిన్న రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు, ప్రజాసేవకు, ఉద్యోగులు విచ్చేయుట వలన సమితి ఎన్నికల వలె ప్రతిష్ఠా సమస్యగా మారింది.

ఆ సాయంత్రం పాములపాడులో బ్రహ్మోత్సవం జరేగింపు చేసి పాపిరెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. పీరి వీధికి పూలహారాలంకృతులిగా చేసినారు. ఊరేగింపు అనంతరం జరిగినబహిరంగసభలో పాపిరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామపెత్తందార్లనుబట్టి విచ్

శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులపోరాటసన్నాహాలు

ఆందోళనను పెడచెవిని పెడ:తున్న ప్రభుత్వాన్ని కదిలించేందుకు సర్వసభ్య సమావేశ కార్యక్రమం

కొల్లాపురం, జూన్ 12

మార్కెట్ ధర కనుగుణంగా తమకు నష్ట పరిహార మివ్వాలన్న శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల ఆందోళనను చెవిలోకి వేసుకోకుండా కాలం గడుపుతున్న ప్రభుత్వాన్ని కదిలించటానికి, ముంపు బాధితుల సంఘ సర్వ సభ్య సమావేశం, తగిన ఆందోళనా కార్యక్రమాన్ని రూపొందించి సన్నాహ పడుతున్నది.

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం తాలూకా బెక్కెం గ్రామములో ముంపు బాధితుల సర్వసభ్య సమావేశము జూన్ 8 న ప్రారంభమైంది. ఈ సమావేశంలో పానగల్, కొల్లాపురం, ఆలంపూరు తాలూకాల నుండి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరైనారు. మొదట బాధితుల సంఘ కార్యవర్గ సమావేశము జరిగింది. మే 10 వ తేదీన కర్నూలులో తీసుకొన్న నిర్ణయాలను బలపరుస్తూ తీర్మానించడమే కాక ఒక ముఖ్యమైన నిర్ణయానికి వచ్చారు.

నిర్దిష్టమైన, విదరమైన ఒక విజ్ఞప్తి పత్రాన్ని రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని 2.7.66 నుండి 15.7.66 వరకు వేచియుండాలని. సంతృప్తికరమైన సమాధానము ప్రభుత్వ మివ్వనట్లయితే దాన్ని శ్రీముఖంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించాలనీ, 7.8.66 నుండి కమ్మాలు కార్యవర్గ సమావేశములో వేయబడిన అర్జీక, ప్రచార, లీగల్. మొదలగు ఉపసంఘాలన్ని ఉద్ధృతంగా కదలి పనిచేయాలని, శ్రీశైలం ముంపు బాధితులను పోరాటానికి ఇప్పటి నుండే అయత్తము చేయాలని సభలో నిర్ణయం తీసుకొన్నారు.

సర్వ సభ్య సమావేశములో బాధితుల సంఘ కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డిగారు ముంపు బాధితుల సమస్యను గురించి వివరించారు. శ్రీ కె. గోపాలరావుగారు (మహబూబ్‌నగరు జిల్లా రైతుసంఘ కార్యదర్శి) పార్టీ పరంగాగాక ఐక్య ఆందోళన వల్లనే సమస్య పరిష్కార మవుతుందనీ ఇది అది అని ఎవరికి వీరు ఎడి కట్టుకొని కూర్చుంటే ఉన్నదంతా జయప్రదము కాదని తెల్పారు. సమస్యలపై ఐక్య ఆందోళన మనుసంప్రదాయాన్ని అభివృద్ధిపరచి ఈ పోరాటానికి ఇప్పటినుండే సిద్ధము కావాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోవింద గౌడుగారు మాట్లాడుతూ ప్రభుత్వము మదపుచేసుగవలె చలించకుండా వుందని ప్రజలు ప్రభుత్వ కొమ్ములు నెడుర్కొనుటకూడా నిస్సిగ్గుగా వుండాలని కోరారు.

కొల్లాపురం పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వీరనగండ్ల కృష్ణారెడ్డిగారు తదితరులు మాట్లాడారు.

ఆ రాత్రి ఎనిమిదిన్నర గంటలకు బహిరంగసభ జరిగింది. శ్రీ వై. స్వామిరెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసములో నిర్వాసితులు తమ సుఖాలను శాశ్వతంగా వీడిపోతున్నారని దుర్భర జీవితాన్ని ఎలా ముందు ఎదుర్కోవాలో వివరించారు. నష్టి మార్కెటు రేటు ప్రాతిపదికపై నష్ట పరిహారమివ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించి అయినా ఒప్పించి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐక్య పోరాటము స్వీయ రాజకీయాలకు బాటిసట్టయితే ఉద్యమానికి హాని కల్గుతుందని హెచ్చరించారు.

తర్వాత కమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ సురవరం వెంకటరామారెడ్డి మాట్లాడారు.

శ్రీ పెద్ద నిత్యయ్యగుప్త (కార్యవర్గ సభ్యులు) ప్రభుత్వ నిష్క్రియ పై ఖరిపిండిస్తూ సమస్య పరిష్కారానికి ఐక్య పోరాటమే శరణ్యమని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. రంగారావు ఎం. ఎల్. ఏ. గారు తన అధ్యక్షోపన్యాసంలో బాధితులు చైతన్యవంతులుగా తమ సమస్యను పరిష్కరించుకొనుటకు సమముకట్టాలని కోరారు. ప్రాజెక్టు 1970 నాటికి పూర్తి అవుతుందని 1971 నాటికి మునిగే గ్రామాల ప్రజలు విడిచి వెళ్లిపోవాల్సి వస్తుందని తెల్పారు.

అనంతపురం జిల్లా ఆహార కమిటీ ఏర్పాటు

అనంతపురం, జూన్ 8

అనంతపురం జిల్లాకు ఆహార కమిటీని ఏర్పరచినట్లు జిల్లా కలెక్టరు శ్రీ వి.నారాయణరావు పత్రికా ఎలేకరుల గోష్ఠిలో తెలిపారు.

సభ్యులు: జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, శ్రీ బి. సదాశివన్ (ఎం.ఎల్.సి.) శ్రీ టి. నాగిరెడ్డి (ఎం.ఎల్.ఏ), శ్రీ ఎ. చిదంబరరెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ పి. వి. చౌదరి (ఎం.ఎల్.ఏ.), శ్రీ ఎస్పూరి రాఘవాచార్యులు, శ్రీ కె. వి. వేమారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి (మాచేపు సమితి అధ్యక్షులు), శ్రీ టి.నల్లప్ప, శ్రీ యం. మల్లిరెడ్డి, శ్రీ కె. లక్ష్మీనారాయణ, శ్రీ దొరగల్లు వెంకటరంగారెడ్డి.

జిల్లాలో ఇటీవల వచ్చిన వర్షాలు అధిక భాగములో పడినా యన్నారు.

కరువునివారణానిధి పథకానికి 5 లక్షల రూపాయలను కేటాయించారనీ, 60 వేల రూపాయలను మంచినీటి బావులు లోతు చేయడానికి మంజూరు చేశారనీ, యిప్పుడు 1000 బావులు రిపేరీ అయినవనీ, 540 ఐస్టాల గోదాములను కల్యాణదుర్గం, కదిరి, ధర్మవరం తాలూకాలకు మీరలను పంపడానికి యిచ్చారనీ తెలియ జేశారు (వి.వి.)

గుంటూరుజిల్లా యువజన సంఘ కార్యవర్గ నిర్ణయాలు

నర్సరావుపేట, జూన్ 10

గుంటూరుజిల్లా యువజనసంఘ కార్యవర్గం శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షతను జూన్ 4న యిక్కడ జరిగింది. గత సమావేశంనుండి జరిగిన కృషిని సమీక్షిస్తూ కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం నిర్దిష్టతగా యున్న నర్సరావుపేట, పలనాడు, వినుకొండ తాలూకాలలో కేంద్రీకరించి సభ్యత్వం చేర్పించి తాలూకా మహాసభలు జరపాలని కార్యక్రమం తీసికొనబడింది.

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాలలో ఇండ్లు కాలిపోయినవారికి పక్కా ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం వాయిదా పద్ధతిపైన తీర్చుకోనే విధంగా అప్పులిప్పించాలి. కాలనీలను నిర్మించి పేదప్రజల కిప్పాలి.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్‌ను రద్దు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని సమావేశంకోరుతూంది. రద్దయ్యేవరకు సభలు, సమావేశాలు జరిపివిద్యార్థులతలచేత టెలిగ్రాము లిప్పించి. నిరంతరాందోళన చేయవలసినదిగా యీ సమావేశం యువసంఘం విజ్ఞప్తి చేసింది.

5 వ ఉక్కు ఫ్యాక్టరీని ఎన్నికల వేదరంగంలో పావుగా వినియోగించ జూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఈసమావేశం తన నిరసనను తెలియజేస్తున్నది. కన్సార్టియం రిపోర్టుననుసరించి విశాఖలోనే 5 వ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలి. దీని సాధన కేర్పడిన అఖిలపక్ష కమిటీకి గుంటూరు జిల్లా యువజన సంఘం తన సంపూర్ణ సహకారాలను ప్రకటిస్తున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు త్వరితగతి తన పూర్తికావటానికి కేంద్ర ప్రభుత్వం తగినంత సహకారాన్నివ్వనందున అలక్ష్యం చూపుటంవల్ల నిరసన తెలియజేస్తూంది.

జూలై 25 లోగా సభ్యత్వం పూర్తిచేసి తాలూకా సహాసభలు జరపాలి.

జూన్ 1 వ తేదీన శ్రీ వెంకటప్పయ్య అధ్యక్షతను నర్సరావుపేట తాలూకా యువజన సంఘకార్యకర్తల సమావేశం నర్సరావుపేటలో జరిగింది.

సమావేశంలో జిల్లాసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ యం. కె. మోహనరావు, శ్రీకొమంచి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ కట్టా కోటేశ్వరరావు కన్వీనరుగా ఒక కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది. వెంటనే 1000 సభ్యత్వం చేర్పించి, ఈ నెల 22 వ తేదీన తాలూకా మహాసభజరపాలని నిర్ణయించారు.

జూన్24న పేర్నిమిట్టలోఒంగోలుతాలూకా యువజన మహాసభజరుగుతుంది.

జూన్ 26 న దాచేపల్లిలో నల్లమడ తాలూకా యువజన సంఘ మహాసభజరుగుతుంది.

డి. ఎం. ఓ లకే కాంపౌండర్లపై అజమాయిషీ

కాంపౌండర్ల యూనియన్ కార్యవర్గ తీర్మానం

మంగళగిరి, జూన్ 8

ఆంధ్రప్రదేశ్ కాంపౌండర్ల యూనియన్ కార్యవర్గ సమావేశం గుంటూరుజిల్లా మంగళగిరిలో శ్రీ టి. రంగారెడ్డిగారి అధ్యక్షతను మొన్న సమావేశమై ఈ దిగువ కోర్కెలు అంగీకరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కాంపౌండర్లు పి. హెచ్. సెంటర్లు, తాలూకా ఆస్పత్రులు డిస్పెన్సరీలలో వారి పని నిర్వహణతోపాటు ఒకపూర్తి గుమాస్తా చేయు పనులను కూడ నిర్వర్తించుట కష్టసాధ్యమైన విషయం. కాబట్టి, ప్రత్యేకంగా ఇ. యస్ ఐ. డిస్పెన్సరీలలో వలె ఒక గుమాస్తాను నియమించుట అవసరం. అదేవిధంగా ప్రత్యేక గుమాస్తాను నియమించు వరకు గుమాస్తా విధులనుకూడ నిర్వహించుచున్న కాంపౌండర్లకు నెలకు రు. 20 లు వంతున అలవెన్సు యివ్వవలెను.

జి.వో.నెంబరు 54 ది. 24-2-64 లో ప్రభుత్వం నియమించిన దిగ్సభ్య సంఘం, యస్.యస్.యల్.సి. అర్హతలతోపాటు ఒకసంవత్సరం కాంపౌండర్లకోర్సు చదివినవారికి రు. 80-150 స్కేలులో రెండు ఇంక్రిమెంట్లను సిఫార్సుచేయగా, ప్రభుత్వం ఆమోదించినదేగ ఆ రెండు ఇంక్రిమెంటులను రు 80-150 స్కేలులో రు 87/-లు వరకు మాత్రమే అని నిర్బంధించుటవలన సర్వీసుగలవారికి చాలా నష్టం వాటిల్లినందున, అ జి.వో.ను మొత్తం విపక్షణ లేకుండా అందరికి వర్తించు లాగున అమలు జరపాలని కోరుచూ తీర్మానించడమైనది.

ఐ. టి. ఐ. డిస్పెన్సరీలలోను, పబ్లిక్ హెల్త్‌సెంటర్లు క్లినిక్స్‌లలోను పనిచేయు వారలకు ద్విసభ్య కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినంతమేరకు గూడా సౌకర్యములు యివ్వుటలేదు. కాబట్టి యితర ప్రభుత్వ సంస్థలలో పనిచేయు కాంపౌండర్లు పొందు సౌకర్యములు వీరికి కూడ వర్తింపచేయవలసినదిగా కోరారు.

జిల్లాపరిషత్తు పంచాయతీ సమితుల డిస్పెన్సరీలలో పనిచేయుటకు నియమించు కాంపౌండర్లపై అజమాయిషీ డి. యమ్. హో. కు ఉండాలని, అందువల్ల ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేయు కాంపౌండర్లకు వీరికి మధ్యగల జీతములు, భత్యములు వ్యత్యాసం తొలగునటమేకాక పరిపాలనా సౌలభ్యం సమకూరుతుంది.

కాంపౌండర్లను ఫార్మసిస్టులుగా గుర్తించుటతోపాటు,ఫార్మసీ అప్రెంటిషీలు 31 (సి) 32 (సి) లో మొట్టి వ్యత్యాసములు లేకుండుట చేతను, వీరివలనే పిధమైన పనులు నిర్వర్తించుట చేతను యేవిధమైన తేడాలు లేకుండా సమానజీతపు స్కేలు. సమానహోదా, ఫార్మసీ కౌన్సిలు వారి తీర్మానము ప్రకారం ఏర్పాటు చేయవలసినదిగా.

కొన్ని దశాబ్దముల పూర్వం జన సంఖ్య, రోగుల సంఖ్యకు పని భారమునకు ఇప్పటి రోగుల సంఖ్య పని భారము ఎన్నో రెట్లు పెరిగిందనీ అందువల్ల పనివత్తి సంఖ్యలో కాంపౌండర్లను నియమించక పోవటం కోరదగినదనీ. కాబట్టి వెంటనే కాంపౌండర్ల సంఖ్యను ఎంచవలసినదిగా కోరుతున్నాము.

జి.వో.నెం. 571, హెచ్ డి. 27.2-61 ప్రకారం డ్రస్సు అలవెన్సు పంజూరు అయినప్పటికి యింతవరకు అమలుజరపనందున చెల్లిస్తున్నాము. కాబట్టి వెంటనే తగిన చర్య తీసుకోవలసినదిగా కోరడమైనది.

స్టేటుఫార్మా కౌన్సిలులో ఒక నామినేటెడ్ సభ్యుని కాంపౌండర్లనుండి తీసుకొన్నందున వారి సిద్ధాంతాలు కౌన్సిలు ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లవలసి వస్తుంది.

ప్రదేశ్ కాంపౌండర్ల యూనియన్ కార్యవర్గానికి ఖమ్మంజిల్లా నుండి శ్రీ బి. కోటేశ్వరావును, తూర్పు గోదావరిజిల్లా నుండి శ్రీ కె. రామారావు, నిజామాబాద్ జిల్లానుండి శ్రీ జి. ఆర్. దేవసహాయంగార్లను కార్యనిర్వాహక సభ్యులుగా తీసుకొన్నారు.

సమావేశ ప్రారంభంలో సంఘానికి అనేక విధాల సేవజేస్తూ అకాల మరణం చెందిన శ్రీ జిస్వా. బి. అనంతమూర్తిగార్లకు సంతాపం తెలి పేరు. వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు.

సంఘ జనరల్‌కార్యదర్శి ఆమోదానంతరం శ్రీ ఎ. ఎ. యస్. అవార్డు (వైస్ ప్రెసిడెంటు ఎ. పి. సి. యు.) కృతజ్ఞతాభివందనలతో సమావేశం ముగిసింది. (వి. వి.)

నీరుల్లిపాయల అధికోత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 12

నీరుల్లిపాయలను అధికంగా పండించడానికి ఎటువంటి స్థలం ఎన్నుకోవాలో, ఎటువంటి సారవంతమైన నేలలు కావాలో మొదలగు విషయాలను గూర్చిన వివరాలు తెలుసుకోడానికి అర్. యమ్. పి. వ్యవసాయ కళాశాల క్షేత్రము, సర్వదలో భూసార ప్రయోగాలు జరిపారు. 55 రోజులు పెరిగిన ఉల్లిపాయను తీసి ఇంకొకచోట ఉంచడం జరింది. అవిరుగా ఉండ్రి సతరువాత 3 నెలలకు వంటను త్రవ్వితీశారు.

పై ప్రయోగ ఫలితంగా ఎకరానికి 50 మరియు 100 పౌన్ల నత్రజని వేయగా అసలు ఎదుపునేయనినేలకంటె 22 మరియు 37 శాతము ఎక్కువ పండినట్లు తేలింది. 6''×6'' ఎకంలో నాటిన నాలు ఎకరానికి గరిష్ట ప్రమాణంలో పండఇచ్చినట్లు తేలింది. మరియు "8×1" మూరలో ఎకరానికి 100 పౌన్లవంటున నత్రజని వేసిన నేలలో అత్యధికమైన పంట పండినట్లు తేలింది. (ఎ. ఐ. ఎస్).

వచ్చే ఎన్నికల్లోకూడ నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులవిజయం

గత సత్సంపదాయాన్ని ప్రజలు కొనసాగించాలని జిల్లా కార్యవర్గ విజ్ఞప్తి

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో, తదితరులతో సంప్రతింపులకు ముగ్గురితో ప్రతినిధివర్గ నియామకం

నల్లగొండ, జూన్ 12

గతించిన మూడు సాధారణ ఎన్నికలలోను కాంగ్రెసును ఓడించి, కమ్యూనిస్టుపార్టీకి విజయం చేకూర్చి పెట్టినట్లుగానే, ఈసారికూడా కమ్యూనిస్టుపార్టీకి విజయం చేకూర్చి, గత సత్సంప్రదాయాన్ని కొనసాగించాలని జిల్లాప్రజల నర్థిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఒక తీర్మానం చేసింది. ఈ కృషిలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి ఐక్యతకై కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. వారితోను, తదితరులతోను ఎన్నికల సంప్రతింపులకు ముగ్గురితో ఒక ప్రతినిధివర్గాన్ని నియమించింది.

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితికార్యవర్గ సమావేశము ఈనెల 3, 4 తేదీలలో నల్లగొండలో జరిగింది. రాబోవు ఎన్నికలలో జిల్లాలోని విభిన్న పార్టీల ఐలాఐలాలను గురించి చర్చించిన తరువాత ఈ క్రింది తీర్మానం ఆమోదించబడింది.

"నల్లగొండ జిల్లాలో గత మూడు సాధారణ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసును ఓడించి కమ్యూనిస్టుపార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చారు. గత ఎన్నికలలో జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలలో 9 స్థానాలూపున్న 2 పార్లమెంటు స్థానాలనూ కమ్యూనిస్టు పార్టీ గెలుచుకున్నది. కాని దురదృష్టవశాత్తు రెండు సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వచ్చింది.

కమ్యూనిస్టుపార్టీ చీలిపోయిన తరువాత కూడా జిల్లా పరిషత్తు ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీల ఐక్యత మూలముగా జిల్లా పరిషత్తులో అధ్యక్ష స్థానంతో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ ఆయుజ్ల లక్ష్మీనరసింహారెడ్డి గారిని గెలుపించుకొని కాంగ్రెసును ఓడించగలిగాము.

కమ్యూనిస్టు ఉద్యమానికి నల్లగొండజిల్లా అత్యంత బలమైన కేంద్రముగా వుంటూ ప్రజా వ్యతిరేకమైన కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ప్రతి ఎన్నికలలో కాంగ్రెసును వరుసగా ఓడిస్తూవస్తున్నది. ఈసారి జనరల్ ఎన్నికలలోకూడ నల్లగొండ జిల్లా ప్రజాతనికం కాంగ్రెస్‌నుఓడించి కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించి జిల్లా రాజకీయ పోరాటవర్గాన్ని కార్యవర్గం నియమిస్తున్నది."

సత్సంప్రదాయాన్ని నిలబెడతానిజిల్లా కార్యవర్గము దృఢముగా విశ్వసిస్తూవుంది. అయితే ఆ విశ్వాసము సంపూర్ణముగా నెరవేరాలంటే కమ్యూనిస్టుపార్టీకి, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి మధ్య ఐక్యత కీలకమైన అంశంగా. జిల్లాలో కాంగ్రెసును ఓడించుటకు కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలే ప్రధాన శక్తులుగా కార్యవర్గము దృఢముగా అభిప్రాయపడుతూ వుంది.

జిల్లాలో కాంగ్రెసును ఓడించాలనే దీక్షతో ఉభయకమ్యూనిస్టుపార్టీలు పనిచేస్తే రెండు పార్టీల మధ్య ఐక్యతను సాధించితే తద్వారా కాంగ్రెసును ఓడించటం కష్టమైన పనికాదని కార్యవర్గం అభిప్రాయం పడుతున్నది. అందువలన జిల్లాలో రెండుపార్టీల మధ్య ఐక్యతను సాధించడానికి దృఢముగా పూనుకోవాలని కార్యవర్గం తీర్మానించుచున్నది. కాంగ్రెసును ఓడించాలనే ప్రధాన లక్ష్యముతో ఈ ఐక్యతను సాధించుటకు కమ్యూనిస్టుపార్టీ శక్తివంచనలేకుండా కృషి చేస్తుంది. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకూడా కాంగ్రెస్‌ను ఓడించాలనే ప్రధాన లక్ష్యముతో ఈ పిలుపునందుకొని ముందుకొస్తే ఐక్యత సాధ్యమవుతుందని ఆశిస్తూ, వారు అలా ముందుకు రావాలని కార్యవర్గము కోరుచున్నది.మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలోను, ఇతర అభివృద్ధి కాముకులతోను ఐక్యతా విషయాలను సంప్రదించుటకుగాను శ్రీయుతులు ఆయుజ్ల రాంచంద్రారెడ్డి, బి. ధర్మభిక్షం. ఆయుజ్ల లక్ష్మీనరసింహారెడ్డిగార్ల రాయబారవర్గాన్ని కార్యవర్గం నియమిస్తున్నది."

నానాటికి క్షీణిస్తున్న జీవన పరిస్థితులు

—మహిళల యితి బాధలు

రోజురోజుకి పెరుగుతున్న ధరవరలు చూస్తూవుంటే సామాన్యప్రజల ఇంటి జీవితం యెలాగా అని దిగులు కల్గుతోంది. గుంటూరు లాంటి పట్టణాలలో శేరు రూపాయి పుంగే పాలు, క్రితం నెలలోంటి రూపాయి పావలా చేశారు. పైగా కుటికి నీళ్లు పోస్తున్నారు. అలాగే ఆ ధర ఇచ్చి నల్లుపు ఆ నీళ్ళ పాలే పోయించుకుంటున్నారు గాని, మనం వాళ్ళకిచ్చినంత డబ్బు యిచ్చి, ఈ నీళ్ళపాలు పోయించుకోవడ మేంబర్యం, మనం వాళ్ళచేత మంచి పాలు పోయించుకొనేందుకు యేం చర్య తీసుకోవాలి అని ఒక్కరూ ఆలోచించడం. ప్రజలలో ఇలాంటి ధోరణి యెక్కువగా వుండటం వల్లనే మోసంచేసే వాళ్ళు అన్ని రంగాలలోనూ యెక్కువ వుతున్నారు. ఇంక, ప్రభుత్వం ప్రతి రంగంలో మోసాలు జరుగకుండా పర్యవేక్షణకు పై అధికారులను పెట్టినా, వారు క్రిందివారితో లాలూచీ అయి లంచం పుచ్చుకుని మోసగాళ్లకు వత్తాసు పెడుతున్నారు. ప్రజలకు ఇదేమీ కొత్త "బ్లాక్ మార్కెటీర్లను", అటు పరవేక్షణ చేస్తున్న అధికార్లను అరికట్టే ధైర్యాన్ని లేదు పరితంగా విపరీతమైన ధనం అన్ని నరకులకి చెల్లించవలసి వస్తోంది. వాళ్ళిచ్చిన నాసికం నరకులలో కాలక్షేపం చేయవలసిన్నూ.

ఇప్పుడు నాన్నవంటి రూపాయి జీతగాళ్ళుకూడా జీవితం ఇబ్బందిపడుతూ గడపవలసి వస్తోంది. ఇంక సామాన్యుల సంగతి చెప్పేదేమి, ముఖ్యంగా పట్టణాలలో ఇళ్ళధరలు విపరీతంగా పెంచేశారు. మూడుగదుల అద్దె రూపాయలు. నుళ్ళీ నెలకో రెట్టిన్. దాకా ఓ అయిదువందలు వస్తే కుటుంబం జీవితం వెళ్ళమార్చవచ్చని వస్తోంది. ప్రభుత్వం సామాన్య ఉద్యోగస్థులకి ఇళ్ళకట్టించి వసకలో అద్దెకివ్వడంగాని. ఈ లోపల రెంటు కంట్రోలు ప్రకారం ఉనికిలోని ఇళ్ళు అద్దెకిస్తుంటే వాళ్ళు ఇంటిలో పెంచుకొనుటకు నీటివసతి, తగిన బాగాలేక బాధపడాల్సిస్తోంది.

ఇంక పిల్లల స్కూళ్ళకి, కనగారి ఆఫీసుకి దగ్గరగా అద్దె ఇళ్లు కుదరకపోతే వారి ప్రయాణ ఖర్చులకి పోలెడన్ను అర్చవుతుంది. అన్ను సౌకర్యాలు తగినంతగా లేవుగనకి. ఇంక ఉద్యోగుల స్వంత ఇంటిలోవుండేసుఖ పడాలంటే రిటైరైన తర్వాత బతికి బాగా వుండే.

కొనుగోలు దార్లందరూ ఏకకటు మీద వుండి అన్నయ్యగా సరుకు కొనుక్కుతున్న వారి వ్యాపారం సాగనీయకుండా తామూ చూస్తూ ప్రభుత్వం చేతకాక వారిని కష్టం చేయాలి.

యెంతధరలు పెంచేసినా అమ్మే వారు, మనం అలాగే కొంటూ వుంటే, వాళ్ళు రోజు రోజుకి ఏదో వంకన చిరితగా ధరలు పెంచుతున్నారు.

అందుచే ప్రజలందరూ ఏకం అయి వ్యాపారస్థుల మోసాలని అరికట్టాలి.

కొన్ని రోజులు ఇబ్బందిపడ్డైనా కొన్ని వస్తువులు కొనడం మానేసి గుమపోవాలి. అవాడే అమ్మకందారులు దారిలోకి రాగలరు.

సార్వజనులు కుటుంబాలు పాలు, కూరలు లాంటి వస్తువులకి స్థానం ఇళ్లలోనే కల్పించుకోవాలి.

అవసరమున్నవారు, లేనివారు పట్టణాల మోజులోపడి పట్టణ వాసాలలో జీవించడం వల్ల, అక్కడ ధరవరలు మరీ పెంచిపోతున్నాయి. పల్లెలలో బోడ్డు ఇప్పు, ఇళ్ళ స్థలాలు నివసించేవారు లేక పాడుపడి వున్నాయి.

ప్రతిపల్లెలో కూడా, పిల్ల, చెట్టు, ఇతర అనుకూల సదుపాయాలు కొంతమేరకు కల్పించేందుకు సత్వరచర్య తీసుకోవాలి ప్రభుత్వం.

విద్యావంతులందరూ ఉద్యోగాల మోజులోపడక వ్యవసాయాభివృద్ధి కార్య

(మిగతా 4వ పేజీలో)

అంధ విహీనులకు అందాన్ని చేకూర్చే చికిత్సలు

ఒక మనిషికి వంకర ముక్కో, వంకర చెవులో పుట్టాయనుకోండి. వాటివల్ల అతని జీవితానికి నష్టం ఏమీ కలగనిమాట నిజమే. కాని, అవి ఆ మనిషిలో అనేకసార్లు మానసిక వ్యధకు కారణాలు కావచ్చు. చాలా తరచుగా ఈ లోపాలు, మనుష్యుల ప్రవర్తనలను, మనోధోరణులను మార్చివేస్తూవుంటాయి. వారు సమగురికో కలవరు. ఎవరికీ కనబడకుండా ఒంటరిగా పుండరటానికి ప్రయత్నిస్తారు. ప్రకృతిలోనుగాని, ప్రమాదాలవల్లనూ వచ్చిన ఆటోపాలను సరిదిద్దే సంస్థ ఒకటి రష్యన్ ఫెడరేషన్‌లోవుంది. అదే సౌందర్య పోషణ శాస్త్ర పరిశోధక సంస్థ. రష్యన్ ఫెడరేషన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దానిని నిర్వహిస్తోంది.

మేము ఆ సంస్థను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, విశాలమైన నేత్రాలు, కొద్దిగా పైకి వంపుతిరిగివున్న ముక్కు, చిరునవ్వులో ఒకటిచిన దక్కాని ముఖముగల ఒక యువతి మాకు పరిచయంచేశారు. ఆ అమ్మాయి చాలా సంతోషంగా వుంది. శస్త్ర చికిత్స ఆమె రూపాన్ని పూర్తిగా మార్చివేసింది. అంతకు ముందున్న వంకర ముక్కు ఆమెను అందవిహీనురాలిగా చేసింది. అప్పుడు ఆమెను కొందరు ఆటపట్టించేవారు. కొందరు అసహ్యంతోనూ చూస్తూ వుండేవారు. అదే నలుగురితో కలిసేదికాదు. కలిసినా ఎవరితోనూ మాట్లాడేది కాదు. ఆమె ముఖంలో పుట్టలోపాన్ని యీ సంస్థవారిప్పుడు సరిచేశారు. అందమైనదాన్నిగా తేలాను.

ఆదేవిధంగా వక్కలకు పొడుచుకువచ్చిన పెద్ద చెవులుండి అందవిహీనంగా కనబడే మరొక యువతికి కూడా శస్త్ర చికిత్స చేయబడింది. అతడిప్పుడు దక్కాగా వున్నాడు.

ఈ సంస్థవారు, పుట్టుకతో వచ్చిన లోపాలను మాత్రమే సరిచేయడంలేదు. సమాజాలవల్ల అందవికారులైన వారిని కూడా బాగుచేస్తున్నారు. ఒకానొక పల్లెటూరు ప్రజలందరూ పీక్కుతమైన ఒక గుడ్డివాడిని ముఖానికి విద్యుత్తు క్షౌరతో ప్రత్యేక చికిత్స చేసి మామూలుమనుషులుగా అందచేశారు. అలాగే ఒకస్త్రీ ముఖంమీదున్న మచ్చలకువు మచ్చలను కూడా, ఒక బాలునిముఖంమీదవున్న కాలిన మచ్చలను పోగొట్టారు.

ఐతే దుర్మార్గాలవల్ల, తదితరకారణాలవల్ల ఏర్పడే మచ్చల మాట ఏమిటి? వాటినికూడా ఆ సంస్థవారు రూపుమాపుతున్నారు. మచ్చ పుట్టుక సహాయంతో కొన్ని రకాల కణితులను పోగొడుతున్నారు. ప్రమాదంలోనున్న నత్రజని సహాయంతో పులిపిరికాయలను బాధ కలుగకుండా తొలగిస్తున్నారు.

అంతేగాక, మరొక రకపు రోగులకు చికిత్సచేసేవిధానం కూడా అనంస్థలో వుంది. వారంతా ప్రకృతివల్ల గాని, ప్రమాదాలవల్ల గాని అందవిహీనులై నవారు కాదు. గొప్పకోసం, అదొక వీరోచిత కార్యమనుకుని చేతులమీద చిర్నుతనంలో పచ్చబొట్లు పొడిపించుకున్నవారు, ఇప్పుడా చేతులను ఇతరులకు కనబడకుండా కప్పి పెట్టుకుంటున్నవారు శస్త్ర చికిత్సల ద్వారాగా. విద్యుచ్ఛక్తి సహాయంతో ఆ పచ్చబొట్లను పోగొడుతున్నారు.

వాలినా నెవల్నేవా యెలినా కురోచ్కిన్‌యా

ఆ సంస్థవారు ప్లాస్టిక్ శస్త్ర చికిత్సా ద్వారానేగాక, శరీర వ్యాయామాలు, పైపూతలనుపయోగించే క్రీములు, పమాములు మొదలైన వాటిద్వారా కూడా సౌందర్య పోషణను తీర్చుతున్నారు.

అంతేగాక, ముఖానుపయోగించే పౌడర్లు, క్రీములు మొదలైన సౌందర్య పోషక పదార్థాలలో హార్మోనులు, ఎంజీమ్సు విటమినులు, ఎమినోయాసిడ్సు కూడా చేర్చి తయారు చేస్తున్నారు. జీవశాస్త్ర రీత్యా యీ పదార్థాలు శరీరాన్ని ఆరోగ్యవంతంగా వుంచుతాయి.

అయితే ఒకరికి మంచిచేసేది మరొకరికి చెడుచేయవచ్చు. ఈ పరిశోధక సంస్థలో పనిచేసే నిపుణులకు ఎవరికి ఏది ఉపయోగిస్తుందో తెలుసు. ఉపాధ్యాయుడు రక్తపోటుతో బాధపడే స్త్రీ ముఖానికి మర్దన చేయకూడదు. అదేవిధంగా సున్నితమైన ముఖానికి నీటి ఆవిరితో స్నానం పనికిరాదు. అయితే ఎక్కువ కొవ్వుతో జిడ్డుకారే ముఖానికి ఆవిరి పట్టడం మంచిది. దానివల్ల శరీరపు సూక్ష్మరంధ్రాలలోవున్న కొవ్వు కరిగిపోయి అవి శుభ్రపడతాయి.

ఇంకొక విషయాన్ని కూడా మనం తెలుసుకోవాలి. స్నోలు, క్రీములు, పౌడర్లు మొదలైనవి ముఖానికి అందాన్ని, యౌవనాన్ని తెచ్చిపెడతాయి. ఈ సౌందర్య చికిత్సలతోపాటు శరీరపు ఆరోగ్యాని మెరుగుపర్చుకోవడం కూడా ముఖ్యం. అవసరమైతే మందులు, విటమినులు, హార్మోనులు తీసుకో

(మిగతా 4 వ పేజీలో)

కరువు ప్రాంతంగా బొబ్బిలి పట్టణం

సహాయ చర్యలకు రు. 20 వేలకై ప్రభుత్వానికి మునిసిపల్ కౌన్సిల్ విన్నతి

బొబ్బిలి, జూన్ 12

శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి మున్సిపల్ ప్రాంతంలో వర్షములు లేనందునను, మంచి నీటికై యిబ్బంది పిర్పడినందున గాక, ఆహార కొరత కూడా పిర్పడి శ్రామిక జనులకు పనులు లేకపోయ

ఎన్నికల వ్యూహంపై కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిచర్చలు

వివిధ రాష్ట్ర ప్రతినిధులచే రిపోర్టులు

హైదరాబాద్, జూన్ 12

రానున్న జనరల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అవలంబించాల్సిన విధానం, ఎత్తుగడల గురించి కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నాల్గవరోజు సమావేశంలో చర్చ ప్రారంభించిందని పార్టీ ప్రతినిధి నేడు పత్రికలవారికి చెప్పారు.

ఈ రోజు, ఆంధ్రప్రదేశ్, కేరళ, బెంగాల్, ప్రతినిధులు అయా రాష్ట్రాల పరిస్థితిని గురించి రిపోర్టులు ఇచ్చారు.

శ్రీరాజేశ్వరరెడ్డి, శ్రీయుతులు ఉన్నికృష్ణన్ (కేరళ), విశ్వనాథ ముఖర్జీ (బెంగాల్) ఈ రోజు సమావేశంలో ప్రసంగించారు.

కాంగ్రెసు ప్రత్యామ్నాయంగా వామపక్ష ఐక్యవేదిక అవసరతను గురించి సభ్యులు నొక్కి చెప్పారు.

శ్రీ విశ్వనాథముఖర్జీబెంగాల్‌కాంగ్రెస్‌చీలికలనుగురించి బంగ్లా కాంగ్రెసు ఆవిర్భావం గురించి వివరించారు.

ఆహార ఆందోళన సందర్భంలో, బెంగాల్ వామపక్ష ఐక్య సంఘటన అభివృద్ధి చెంది దృఢపడిందని ముఖర్జీ చెప్పారు. వామపక్ష ఐక్యసంఘటన విచ్ఛిత్తికి కొందరు దుష్ట యత్నాలు చేసినా అవి ఫలింపలేదని అన్నారు.

ఎ. ఐ. టి. యు. సి. మహాసభగురించి డాంగే నివేదిక

అంతకుముందు చైర్మన్ డాంగే కొందాయిలో జరిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభను గురించి నివేదిక యిచ్చారు.

మహాసభ జయప్రదం కావటం ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఐక్యత కోరే శక్తులకు మన విజయమని అన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా దుర్భర మవుతున్న ప్రజల జీవనస్థితి మెరుగుపడటంకోసం పోరాటం సాగించాలనే శక్తులకిది విజయమన్నారు.

పలు దేశాల కార్మిక సంఘాల నాయకులతో పాటు, ప్రపంచ కార్మిక సమాఖ్య అధ్యక్షులు బిడాస్సీ కూడా మహాసభకు హాజరయ్యారని. కార్మిక వర్గ ఐక్యత కోసం మరింత దీక్ష, పట్టుదలతో పోరాడవలసిన అవసరం ఎంతైనా వుందని చెప్పారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఐక్యత అనేది కేవలం ఎ. ఐ. టి. యు. సి. కి పరిమితమయి వుండరాదని. విభిన్నాభిప్రాయాలు గల సంఘాల మధ్య కనీస కార్యక్రమంపై ఐక్యతకోసం యత్నించాలని అన్నారు.

జాన్సన్ ఫౌండేషన్‌పై తీర్మానం

విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ సంస్థలు, ఇండో - అమెరికన్ ఫౌండేషన్ ఒప్పందం రద్దుకోసం జాతీయ స్థాయిలో లంకోళన చేయాలని సూచిస్తూ, జాతీయ సమితి ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ ఫౌండేషన్ ఆశయాలు, లక్ష్యాలు బాలా దుష్టమైనవి అని తెలియజేసింది. భారత ప్రభుత్వం యెంత కాదంటున్నప్పటికీ యీ ఫౌండేషన్ పని జాతీయ జీవితాన్ని, మన డీఏన విధానాన్ని కలుషితం చేసేందుకు, అమెరికన్ వర్గాలకు ఒక బలమైన సాధనగా పరిణమించి తీరుతుంది. మన పార్లమెంటు అభిప్రాయం లేకుండానే, జాన్సన్ యీ పథకాన్ని ప్రవేశపెట్టడమూ, భారత ప్రభుత్వం దానిని స్వీకరించడమూ, భారత సార్వభౌమాధికారంపట్ల తీవ్ర మైన అవమానం అని యీ తీర్మానంలో విమర్శించింది.

ఈ ఫౌండేషన్‌ద్వారా మన దేశంలో అమెరికా గూఢచారితనం తన కార్యకలాపాలను, ధార్మిక కార్యకలాపాల ముసుగుక్రింద బాహాటంగా జరుపుకునే అవకాశం కలుగుతుంది అని హెచ్చరించింది.

అత్యవసర పరిస్థితి రద్దు

అత్యవసరపరిస్థితిని, దేశ రక్షణ నిబంధనల్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ సమితి మరో తీర్మానం ఆమోదించింది.

ఇందుకోసం తమ ఆందోళనను మరింత ఉధృత పరచాలని ప్రజలను యీ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

పంజాబులో రాష్ట్రపతి పాలన కాంగ్రెసుకు నష్టం

శ్రీ ప్రబోధ చంద్ర వ్యాఖ్య

పంజాబులో రాష్ట్రపతి పరిపాలనను నెలకొల్పడం కాంగ్రెస్‌లో కొందరు చేసిన తప్పులను కాంగ్రెసు శాసనసభాపార్టీ నింతగా శిక్షింపజేసేనని పంజాబు విద్యాపంత్రి శ్రీ ప్రబోధచంద్ర అన్నారు.

పంజాబులో రాష్ట్రపతి పరిపాలన నెలకొల్పబడటంనే పార్టీపై శ్రీ ప్రబోధచంద్ర వ్యాఖ్యానిస్తూ తమకాలి పరిస్థితులను కారణమయిన పంత్రిపర్గసభ్యులను బయటకు పొమ్మనడం మంచిదని అన్నారు.

"రాష్ట్రంలో మంచిగా పరిపాలన సాగించగల మనుష్యులు పార్టీలో వున్నారు. రాష్ట్రపతి పరిపాలనే నెలకొల్పితే రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకుగల మంచి అవకాశాలు నశిస్తాయి."

కేరళ కాంగ్రెసు రద్దుకై శ్రీ మన్నాత్

త్రివేంద్రం, జూన్ 12

ఇతరపార్టీలను కలుపుకొని కమ్యూనిస్టులు కేరళలో అధికారంలోకి రాకుండా చెయ్యడానికై కేరళ కాంగ్రెసును రద్దు పరచుకొని భారత జాతీయ కాంగ్రెసులో లీనమయిపోవాలని నాయర్ సేవాసంఘ నాయకుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ గట్టిగా వాదిస్తున్నారు.

నాయర్ సేవాసంఘ దినపత్రిక మలయాళీ పత్రికరితో గోష్ఠిలో ఆయన ఈవిషయం వివరించారు. జూన్ 26 న కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. ఎం. జార్జి తనను చెంతన చేరిలో కలుసుకొన్నప్పుడు ఆయనకీ విషయం చెప్పానని శ్రీ మన్నత్ అన్నారు. 1965 లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో శ్రీ పద్మనాభన్ కేరళ కాంగ్రెసుకు తోడ్పడి ప్రచారంచేశారు. ఇప్పుడీ రెండు సంస్థలూ సమైక్యమయితే అనుకూలం చేకూరుతుందనీ, ఎన్నికలలో విజయం లభిస్తుందనీ, ఆయన వాదం. కేరళ కాంగ్రెసు విధానాలు ఇప్పుడు సరిఅయిన మార్గంలో లేవని ఆయన అన్నారు.

కాంగ్రెసులో చేరిపోతే కేరళ కాంగ్రెసు వారి విషయంలో వివక్షత చూపబోమని కాంగ్రెసు అధి నాయకులు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలు హామీ యిచ్చాయనీ కాంగ్రెసులో చేరిపోవడానికై రద్దు కావడానికి కేరళ కాంగ్రెసు మనేమీ కోరవని లేదనీ ఆయన అన్నాడు.

ప్రజాతంత్రానికీ, శాంతి పరిస్థితులకూ ప్రమాదం సంభవిల్లనున్న సమయంలో దేశ భద్రతకు రేకంకావడం అవసరమని శ్రీ జార్జితో చెప్పానన్నారు.

కాంగ్రెసును ఓడించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు కనీస కార్యక్రమంలో కమ్యూనిస్టుపార్టీతో సహా ప్రతిపక్షాలన్నింటితో సహకరిస్తామంటూ మద్రాసులో ముస్లిం లీగ్ కార్యవర్గం తీర్మానం చేశాక కూడా దానిపెరకటకి కేరళ కాంగ్రెసు ప్రాధేయపడడం తనకు ఆశ్చర్యం. కలిగిస్తున్నదని శ్రీమన్నాత్ అన్నారు.

ఇందిరాగాంధి మంత్రివర్గం తక్షణంరాజీనామా ఇవ్వాలి

రూపాయి విలువ తగ్గింపు సమస్యపై భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం

హైదరాబాద్, జూన్ 12

ప్రధాని ఇందిరా గాంధి ప్రభుత్వం వెంటనే రాజీనామా యివ్వాలనీ, ఆమె ప్రభుత్వం అధికారంలో వుండే నైతిక రాజకీయ హక్కును కోల్పోయిందనీ, కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి నేడు ఆమోదించిన ఒకతీర్మానంలో స్పష్టంచేసింది.

దేశాన్ని 'అమ్మివేసే' రూపాయి విలువ తగ్గింపుచర్యద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ప్రజలనూ, పార్లమెంటునూ ద్రోహంచేసింది. దేశాన్ని అధోగతికి యీడ్చింది. ఈ చర్యను దేశంపై ప్రభుత్వం దుర్దినమని అత్యంత "విద్రోహకరం - నేరభూయిష్ఠం" అని యీ తీర్మానం నిరసించింది.

900మందిముస్సోరీ సిటీ బోర్డు ఉద్యోగుల ప్రదర్శన

అధిక వేతనాలకై డిమాండు

ముస్సోరీ, జూన్ 12

ముస్సోరి సిటీబోర్డుకు చెందిన 900 మంది ఉద్యోగులు ఒకరోజుపాటు నిరాహారవ్రతాన్ని పాటించారు. అధిక వేతనాలు, పనిపరిస్థితుల మెరుగుకై దీక్షపట్టలు డిమాండ్ చేశారు.

ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ నిత్యానందస్వామి నాయకత్వాన ప్రజాప్రదర్శన జరిగింది.

కాన్పూర్ బంద్

అఖిలపక్ష కార్మికసభనిర్ణయం

కాన్పూర్, జూన్ 12

జులై 12 వ తేదీన కాన్పూర్ బంద్ జరిపించాలని, నేడిక్కడ జరిగిన అఖిలపక్ష ట్రేడ్ యూనియన్‌ల సభ తీర్మానించింది.

విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ మహేశ్ చతుర్వేది సమావేశకర్తగా ఈ సభలో ఒక కార్యాచరణ సంఘం ఎన్నుకోబడింది.

స్థానిక ఎలెక్ట్రిక్ జాళిమిల్లు లాకౌట్ విరమణ, జీవనవ్యయ సూచిక పెరుగుదలకు బట్టి కరువుభత్యం చెల్లింపు, పట్టణ ఆస్తులపై విధించిన పన్ను ఉపసంహరణ మొదలైన కొన్ని ప్రజాకోర్కెల సాధనకోసం ఈ బంద్ తలపెట్టారు.

రూకవిలువ తగ్గింపు వల్ల లాభాలు గలవటు

రేడియో ప్రసంగంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వల్లెవేత

న్యూఢిల్లీ, జూన్ 12

నేటి రాత్రి రేడియోలో దేశ ప్రజల నుద్దేశించి వుపన్యసిస్తూ ప్రధాని ఇందిరా గాంధి దేశ ఆర్థిక వ్యవస్థలోకి చొరబడిన కొన్ని అపహరణులను తక్షణం సర్దుబాటు చేయగలది రూపాయి విలువ తగ్గింపే నన్నారు.

"అయితే ఈ విలువ తగ్గింపు సంతృప్తికరమైన అన్నీ సన్నద్ధతుంటా యనుకోవాను. విలువ తగ్గింపువలన ఎగుమతులు పెరిగి అధికలాభ మంటాయి. ప్రత్యామ్నాయస్వదేశీ వస్తువులను సంపాదిస్తాం. ఫలితంగా ఈ రెండు రంగాలలోకీ పెట్టుబడులు ధారాళంగా వచ్చేటందుకు అనుకూలత కలుగుతుంది. దిగుమతులలో దొరవ, సాంకేతిక పరిజ్ఞానసమావృద్ధిపొందేటందుకది తోడ్పడుతుంది."

విదేశాల ఒత్తిడివలన రూపాయి విలువ తగ్గింపడం జరుగలేదని ప్రధాని అన్నారు.

"విలువ తగ్గించాలనే నిర్ణయం అంతసులభంగా చెయ్యలేదు. ఎంతో ఆచితూచి జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం చేయబడింది."

భారతదేశ ఆర్థిక పరిస్థితిని, దానిని చక్కబరిచేటందుకు తీసుకొన్న వివిధ చర్యలనూ ప్రధాని వివరించి యిట్లన్నారు

ఈ ప్రాథమిక సహాయక చర్యలు పుష్కలంగా వచ్చలేదు. దేశ ఆర్థికారోగ్యం దారుణపరిస్థితిలోకి గట్టి మందు వెయ్యాలి.

"ఒక్క విషయం మరచిపోకూడదు. మనం పోటీకు తగలేదు. పట్టి పంచబడ్డలు మాత్రమే మనం జయించాలనే పంతాలు. గొప్ప లాభాలను సంపాదించగల స్థితిలో మనం వున్నాం. ఎంతో పని చేయగల శక్తి, చొరవా మనలో వుంది.

అయితే నేం అంతా దాగుడుమూతలూ కూడదు. యుద్ధం, వర్షాభావం మొదలయిన అనేక పరిస్థితులు కలిసి ఆర్థికాభివృద్ధిని తాత్కాలికంగా మందగింప చేశాయి. ఇంచుమించు ఆర్థికాభివృద్ధి ఆగిపోయింది. చేతులో కరువు వుంది. విదేశీ ద్రవ్య సంపాదన సంక్షోభంలో పడింది.

దానికో యంత్రాలు పట్టినే వుండిపోతున్నాయి. రిజర్వుమెంట్ చేయవలసి వచ్చింది. నిన్న పరిశ్రమలు చాలా నష్టపడినాయి. ఎగుమతులు నిలిచిపోయాయి. ధరలు చాలా పెరిగిపోయాయి.

అంతటా నిరుత్సాహపడు, అంతటాఅందోళన. ఆనిశ్చితత్వం, అన్నింటికన్న ఎక్కువ ప్రజల దుస్థితి.

విలువ తగ్గింపువలన కలిగిన ఫలితాలను పోగొట్టుకోకుండాంటే ధరలను తగ్గించాలి. విస్తృతరూపంలో సత్వరోద్యమం సహాయం ఇవ్వాలి.

ధరలు పెరిగిపోతున్నాయని, గత కొద్ది దినాలలో చాలా పెరిగాయనీ ఎగుమతుల, దిగుమతులతో సంబంధలేని వస్తువుల ధరలు పెరగవలసిన అవసరంలేదు. అత్యవసర వస్తువుల పంపిణీ సంపూర్ణవ్యవస్థను గట్టిగా అమలుచెయ్యాలి. అవసరమయితే ఆదనంగా చట్టాలూ, శాసనాలూ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. ధరలు అనవసరంగా పెరిగితే ప్రతిపక్షం వలసిందని అందరి పౌరులనూ, వాణిజ్యసంస్థలనూ కోరుతున్నాను.

తమ సరుకుల ధరలను పెరగనివ్వమని కొందరు బాధ్యతగల వుత్పత్తిదారులు మాకు హామీ యిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఆహారం, భద్రతలాలు, కిరోసిను న్యాయమయిన ధరకు దొరికేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకొంటూంది. వాణిజ్యసంస్థల సహకార సంఘాలనూ, చౌక దుకాణాలనూ త్వరత్వరగా తెరచేటందుకు పూనుకున్నాం.

కొద్దిరోజులలో పప్పులు వస్తాయి. వ్యవసాయపు పనులు మామూలుగా సాగుతాయి. వత్తనాలు, ఎరువులు, పప్పులు, క్రొత్తరకపు ఎరువులు, క్రిమిసంహారకాలు సకాలంలో తగినంతగా ప్రతిరైతునూ అందచెయ్యాలి, ఈ ఏడాది కాటకం రాకుండా చేతనయినంత ఏ డాదివంట చెప్పితినకూడదు. మన ఆర్థిక విధానానికి వ్యవసాయమే మూలకందం. దాని విషయంలో తటపటాయింపు సహా, జంకుబడా వీలులేదు.

ఉరికే ఉద్వాటించడం వలన ప్రయోజనం లేదు. ప్రభుత్వం పంచిగా పని చేస్తూందనిసందేహపడకూడదు. మన పరిపాలనా వ్యవస్థలోనూ కార్యపరళిలోనూ తీవ్రమయిన మార్పులు జరగాలి. నిర్ణయాలు చేయాలి. సహకారం పుండాలి. అప్రతిహతంగా పనులు సాగించాలి. పొదుపు ఆలోచన వుండాలి. ఆలస్యమయిన కొద్దీ దుర్వ్యయం అవుతుందనే జ్ఞానం వుండాలి. వీటన్నికి తగినవారిని అవసరానికి నియమించాలి. ప్రభుత్వరంగాల్ని సమర్థవంతంగా నడపవలసిన విధానం గురించి ఆలోచించేటందుకు త్వరలో సభ జరుపుతున్నాను. ప్రభుత్వరంగ పరిశ్రమలలో పెట్టిన 2 వేలకోట్ల పెట్టుబడిమీద తగినంత ఆదాయం రావాలి. ప్రభుత్వరంగం వేగంగా విస్తరిస్తూంది. అభివృద్ధిలో అది ప్రధానపాత్ర నిర్వహించాలి. అది దాగాలని చెయ్యాలి."

వంజాబు సరిహద్దు సమస్యపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రధాని ప్రస్తావిస్తూ, ప్రత్యేకించి చండీఘర్ భవితవ్యంపై తీసుకొన్న నిర్ణయాన్ని వివరిస్తూ చండీఘర్ ఉమ్మడిరాజధానిగా ఉంచడం సరిహద్దుల పరిష్కారానికి మార్గమని, ఉభయ రాష్ట్రాలు సహకార సంబంధాలు పెంపొందించడానికి చండీఘర్ ఉమ్మడి రాజధానిగా ఉంచటం తోడ్పాటుగా ఉంటుందని అన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే మండలానికి శ్రీ డి. యస్. చోప్రా ప్రత్యేక డ్యూటీపై జనరల్ మేనేజరుగా నియమింపబడ్డారు.

306 మంది మైసూరు సత్యాగ్రహుల అరెస్టు

సరిహద్దు వివాదపరిష్కారానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళన సందర్భంలో

రాయచూర్ (మైసూరు), జూన్ 12

మహారాష్ట్ర మైసూరు సరిహద్దు వివాద పరిష్కారానికి ఏకవ్యక్తి కమిషన్ నియమించాలన్న కాంగ్రెస్ ప్రతిపాదనకు నిరసనగా మైసూరులో జరుగుతున్న సత్యాగ్రహం సందర్భంలో నేడిక్కడ ఆరుగురు స్త్రీలతో సహా 306 మంది సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేశారు.

వీరు బెల్గాంను 62 మైళ్ళ దూరంలో వున్న రాయచూర్‌పట్ట పూనా-హుబ్లీ హైవేను కూడా విస్తరింపజేయ బడుతుందని నేడిక్కడ ప్రకటించారు.

మంగళవారంనాడు కనీసం 500 మంది వాలంటీర్లు బెల్గాం రైల్వేస్టేషనుపట్ట సత్యాగ్రహం కొనసాగిస్తారని కార్యాచరణ సంఘ అధ్యక్షులు ప్రకటించారు.

ఈ ఆందోళనలో పాల్గొనడానికి రాయచూర్ జిల్లా కాంగ్రెసుకమిటీ నైతం వాలంటీర్లను పంపుతున్నదని నేడు రాయచూర్‌లో ప్రకటించారు.

కనీసం ఎన్నికలు జరుగనే పర్యంతమైనా రాష్ట్ర సరిహద్దు సమస్య పరిశీలనకువీలుగా చేయవలసినదిగా కోరుతూ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేడు రాష్ట్రపతికి, ప్రధానికి, హోంమంత్రికి, రాయచూర్‌కి, తంతిమంపారు.

హర్తాళ్‌కు పిలుపు

మంగళవారంనాడు బెల్గాం జిల్లా వ్యాపితంగా వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, మూసివేసి హర్తాళ్ జరపాలని కార్యాచరణ సంఘ కార్యదర్శి పిలుపునిచ్చారు.

చైనా కమ్యూనిస్టుపార్టీకి జీవన్మరణ పోరాటం

పెకింగ్, జూన్ 12

సాంస్కృతిక రంగంనుండి విప్లవ వ్యతిరేకుల యిచ్ఛిత దేశ వ్యాపితంగా జరుగుతున్న ఉద్యమం 'జీవన్మరణ పోరాటం' అని చైనా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పత్రిక రెడ్‌ఫ్లాగ్ రాసింది.

"చైనా కమ్యూనిస్టు ఉద్యమంలో యింత నిస్తేజమైన పద్ధతి కార్యక్రమం గతంలో ఎన్నడూ జరిగి వుండలేదు.

"మూర్ఖత్వమ్, అభివృద్ధి నిరోధక వర్గాలు పొందే ప్రమాదం యింకా తొలగిపోలేదు. బూర్జువా తరగతులు ప్రజలను తప్పుదారులు పట్టించి, అవకాశం చిక్కినప్పుడు రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోగలుగుతున్నవి.

"పెట్టుబడిదారీ వ్యవస్థ పునరుజ్జీవం పనే చేశారు యింకా బలంగానే వున్నవి. అవి దొంగదెబ్బ తీయడంద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని కలలు కంటున్నవి.

"పని ప్రస్తుత పోరాటం ("శుద్ధి" కార్యక్రమం) సఫలతవైనే. మన కమ్యూనిస్టు పార్టీ భవితవ్యమూ, ప్రపంచ విప్లవ భవితవ్యమూగూడా ఆధారపడివుంది" అనిఅనుక్రమిక రాసింది.

'శుద్ధి' కార్యక్రమంపై రెడ్‌ఫ్లాగ్ వ్యాఖ్య

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సరఫరా వార్త నిరాధారం

సోవియట్ వర్గాల స్పష్టీకరణ

మాస్కో, జూన్ 12

పాకిస్తాన్‌కు అయుధాలు సరఫరా చేసేందుకు సోవియట్ యూనియన్ సమ్మతించిందంటూ, పాకిస్తాన్ పత్రికల్లో వెలువడుతున్న వార్తలకు ఎలాంటి ఆధారమూ లేదని సోవియట్ ప్రభుత్వ వర్గాలవారు నేడిక్కడ స్పష్టం చేశారు.

ఇస్లాంకూటమికి కువాయత్ వ్యతిరేకత

కువాయత్, జూన్ 12

అరబ్ ప్రపంచంలో ఇస్లాం దేశాల ఐకమత్య నిర్మాణం అరబ్ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి తోడ్పడే విధానమని గత రాత్రి సీనియర్ కువాయత్ అధికారులు హోజైన ఒక విందులో కువాయత్ ప్రధాని షేక్ జాబర్ ప్రసంగిస్తూ అన్నారనికువాయత్ రేడియో తెలిపింది.

అరబ్ ప్రపంచంలో అన్నివిధాల సంధులను, పొత్తుల నిర్మాణానికి కువాయత్ వ్యతిరేకమని ఆయన తెలిపారు.

సింహళంలో సైనిక సన్నద్ధత

కొలంబో, జూన్ 12

సైన్యాన్ని, పోలీసు బలగాల్ని సాధ్యమైనంగా పుంజుకోవలసిందని సింహళ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది.

సింహళం అంతటా డెమొక్రటిక్ పర్యర్స్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జరుగుతున్న సమ్మె దృష్ట్యాహా, జాతి వ్యాపాల హర్తాళ్ దృష్ట్యాహా ఈ చర్యలు జరిగి వుండవచ్చునని పత్రికలు రాస్తున్నవి.

తోటల కార్మికులు నెలకు రు. 17.50 పైచిలుకు కరువుభత్యం డిమాండుచేస్తూ నేటి నుండి సమ్మె ప్రారంభించారు

తూర్పు పాక్‌లో ఆయూబ్ ప్రభుత్వ బీభత్సకాండ

న్యాయంపరిపాలనకోసం జరిగేఉద్యమాన్ని అణచేందుకు రాష్ట్ర వ్యాపితంగా అరెస్టులు

కలకత్తా, జూన్ 13

తూర్పు పాకిస్తాన్ స్వయం ప్రతిపత్తి కోసం జరుగుతున్న ఆందోళనోద్యమాన్ని అణచడానికి ఆయూబ్ ప్రభుత్వం బీభత్సకాండ కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాపితంగా భారీ ఎత్తున అరెస్టులు చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లోని దాదాపు అన్ని జిల్లా ముఖ్యపట్టణాలలోను సైన్యం గస్తీ కాస్తున్నది. ఈ సైన్యానికి తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళం సహాయంగావుండి శాంతిభద్రతల పరిరక్షణలో భయోత్పాతం రేకెత్తించి వారిని హడలగొట్టడానికి ప్రయత్నిస్తున్నదని ప్రతిపక్షవర్గాలవారు చెప్పారు.

జూన్ 6వ తేదీన జరిగిన ఆందోళనోద్యమం సందర్భంలో చెదురుమదురుగా అతి స్వల్ప సంఘటనలు జరిగిన ప్రాంతాలలో నైతం సైన్యం గస్తీ విపరీతంగా వున్నదని వీరు చెప్పారు.

ఇవి ఇలావుండగా తూర్పు పాకిస్తాన్ రాష్ట్రానికి సంబంధించిన ఏడక్కడ వార్తనూ సరిహద్దు దాటిపోనివ్వకుండా పాక్ ప్రభుత్వం కట్టుదిట్టాలు చేస్తున్నది. తూర్పు పాకిస్తాన్ నుండి భారతదేశానికి పారిపోయే కాందిశీకుల నెవరినీ స్థానిక వార్తాపత్రికలను ప్రత్యేకించి ఇత్తేఫాక్, అజాద్, సంగ్బాద్, పాకిస్తాన్ అబ్జర్వర్ పత్రికలను వెంబడొని పోనివ్వరాదని జెస్సోర్‌లోని అధికారి సరిహద్దుదాకా వెళ్లిపోలేదు కష్టమ్స్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ పత్రికలు తూర్పుపాకిస్తాన్‌కు స్వయం ప్రతిపత్తి కావాలన్న ఉద్యమాన్ని బలపరుస్తున్నాయి.

తూర్పు పాక్ ప్రజల కష్టాలనూ, దుర్భర పరిస్థితులనూ బాహ్య ప్రపంచానికి తెలియజేసే కృతనిశ్చయంతో అవామీ లీగ్ కార్యకర్తలు సరిహద్దు చాకీ అధికార్ల నిఘాను ఎలాగో తప్పించుకొని రహస్యంగా ఈ వార్తా పత్రికలను కొన్నింటిని బయటికి పంపగలుగుతున్నారని విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు.

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ అశోక్‌రాయ్ నిన్న కలకత్తానుండి తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళారు. ఈయన కొంత కాలంగా సెలవుపై భారతదేశంలో వున్నారు.

హాంగ్‌కాంగ్‌లో వరదలు, తుఫాన్లు

74 మంది మృతి, అపారనష్టం

హాంకాంగ్, జూన్ 13

హాంకాంగ్‌లో నిన్న ఉధృతంగా వరదలు, మంచుతుఫాను సంభవించిన కారణంగా, 74 గురు మృతిజెందారు.

అనేక యిళ్ళు కూలిపోయాయి. ఇళ్ళ గోడల పెళ్ళలు విరిగిపడి కొందరు వరదలలో కొట్టుకొనిపోయి కొందరు మృతిజెందారు.

నిన్నటి ఉదయం నుండి నేటి సాయంత్రంవరకు పెద్దవర్షం కురిసింది.

ప్రమాద స్థలాలకు సహాయాలందించడం కూడా ఒకానొక దశలో కష్టమైపోయింది. కౌలూన్‌రంపే హాంగ్‌కాంగ్‌కే ఎక్కువ నష్టం సంభవించింది. తుఫాను గాలులకి విరిగి పడిన చెట్లతో రోడ్లన్నీ నిండిపోయాయి

ప్రమాద స్థలాలనుండి 1500 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారని, ప్రమాదం వంద యిళ్ళు, పాకలు నష్టపోయాయని అధికార వార్తలు తెలియజేశాయి. ఈ వరదల్లో 7 పడవలు మునిగిపోయాయి. ఈ వరదల వల్ల అంతర్జాతీయ వార్తా ప్రసారాలకు ఐదు గంటలపాటు అటంకం ఏర్పడింది.

నేటి రాత్రంతా సహాయ కార్యకర్తలు పనిజేసి తుఫాను కారణంగా రోడ్లపై విరిగి పడిన చెట్లను తొలగించారు.

ప్రమాదానికి గురైన ఇళ్లగోడలు విరిగి పడి ప్రమాదం సంభవించ పచ్చునన్న కారణంగా, పాఠశాలలు మూసివేసి, బాలబాలికలను యిళ్ళ వద్దనే వుండిపోవలసిందిగా అధికారులు కోరారు. హెలికాప్టర్ సహాయంతో 700 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

చండీఘర్ సమస్యపై ఆత్మహనన నిర్ణయం

హరియానా అభివృద్ధిసమితి ప్రకటన

చండీఘర్, జూన్ 12

హరియానా ప్రాంతానికి చండీఘర్‌ను రాజధానిగా యేర్పాటు చేయాడానికి అంగీకరించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనం యెదుట హరియానా ప్రాంతానికి చెందిన ఐదుగురు ప్రజలు ఆత్మహననం చేసుకోవడానికి అంగీకరించాలని హరియానా అభివృద్ధి సమితి కార్యవర్గ కమిటీ సమావేశంలో యీ రోజు నిర్ణయించారు.

ఆత్మహననం ముందు 10 రోజులపాటు నిరాహారదీక్ష జరుపుతారు.

ఏడుగురు సభ్యులతో గూడిన కార్యవరణ సంఘం కార్యక్రమానికి తేదీ నిర్ణయిస్తుంది.

ఈ సమావేశానికి దేవసింగ్‌తవాతియా అధ్యక్షత వహించారు.

జూన్ 25నుండి సత్యాగ్రహానికి, ప్రజలు ముందుకు రావలసిందిగా, ఆత్మహననానికి, నిరాహారదీక్షకు ముందుకు రావలసిందిగా ఈ సమావేశం విలువు నిచ్చింది.

రాష్ట్రపతి పాలనకు పంజాబ్ మంత్రుల వ్యతిరేకత

చండీఘర్, జూన్ 13

పంజాబులో రాష్ట్రపతి పరిపాలనను నెలకొల్పడానికై పంజాబీసుబా ప్రాంతాలకు చెందిన కొందరు మంత్రివర్గసభ్యులు నేడు అంగీకరించారు.

వారంతా నేడుదయం ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ ఇంటివద్ద సమావేశ మయ్యారు. కేంద్ర నాయకులపట్టున రాయబారం పంపాలని నిర్ణయించారు. నేటి సాయంకాలం కేంద్ర పార్లమెంటరీకార్యక్రమ సమావేశమయ్యే పంజాబులో రాష్ట్రపతి పరిపాలనను నెలకొల్పేటందుకు నిర్ణయించే లోపుగనే ఈ రాయబారవర్గాన్ని పంపుతారు.

ముఖ్యమంత్రి ఇంటివద్ద జరిగిన ఈ సమావేశానికి పంజాబీ ప్రాంతానికి చెందిన ఒక అరడజను మంది కాంగ్రెసు శాసన సభ్యులుకూడా హాజరయ్యారు.

ఆ మంత్రుల అభిప్రాయాలను శ్రీ రామ్ కిషన్ హోంమంత్రి నందారు తెలిపారట.

తర్వాత ముఖ్యమంత్రి పంజాబీప్రాంతపు మంత్రులూ ఢిల్లీకి వెళ్ళారు.

పంజాబీ సుబా, హర్యానా రాష్ట్రాల శాసన సభా కాంగ్రెసుపార్టీలను నాయకుల ఎన్నిక త్వరలో జరిపించవలసిందనీ, ప్రస్తుతంవున్న పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ స్థానే రెండు రాష్ట్రాలకూ విడిగా అడ్‌హాక్ కమిటీలను ఏర్పరచవలసిందనీ ఈ రాయబార వర్గం కేంద్ర నాయకులను కోరుతుంది.

పంజాబులో పరిపాలన వ్యవస్థభగ్నమూ కాలేదు, రాజ్యాంగ చట్టమూ విఫలమూ కాలేదు గనక అక్కడ రాష్ట్రపతి పరిపాలను నెలకొల్పే అవసరం లేదని రాయబార వర్గ నాయకులు అన్నారు.

ప్రస్తుతం ఢిల్లీలో నేపున్న హర్యానా ప్రాంతపు మంత్రులనుకూడా ఈ రాయబార వర్గంలో చేరవలసిందిగా కోరుతామని ఒక సంఘటన ప్రాంతమంత్రి అన్నారు.

నేడుదయం శ్రీరామకిషన్ ఇంటిలో సమావేశమయిన మంత్రులలో ముఖ్యమంత్రి గాక, శ్రీ యుతులు గురుదయాల్ సింగ్ ధిల్లాన్, అక్బర్ సింగ్, ప్రదోషచంద్ర, కెప్టెన్ ప్రేమసింగ్ ప్రేమ్, రతన్‌సింగ్, సుదర్శనసింగ్.

ప్రతినిధివర్గం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందాలను కలుసుకుంటారు.

రోజుకు 40 మంది దొంగలు. ఢిల్లీలోని కుటుంబనియంత్రణ సమాచార కేంద్రాన్ని వ్రతిస్తున్నారు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, దివి తాలూకా, చినకళ్ళేపల్లి పంచాయతీ ఏరియాలో యీ క్రింది పనికి ది 25-6-66 మధ్యాహ్నం 2-00 గంటలలోగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజు 2-30 గంటలకు తెరవబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్

దక్షిణమండలి సమావేశం

తిరువనంతపురం, జూన్ 12

దక్షిణమండలి సమితి సమావేశం జూన్ 23 న బెంగుళూరులో జరుగుతుందని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

కేరళ పార్లమెంటరీ సమావేశ కమిటీ తిరువనంతపురంలో జూన్ 25, 26 తేదీలలో సమావేశం కానున్నదని యీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

"గైడ్సు"లో మేటి
"శ్రీ గిరిజా గైడ్"
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతి గైడ్ నందు
అన్ని సబ్జెక్టు ఉంటాయి.

ది సర్కార్సు పాలిటెక్నిక్,
మచిలీపట్నం-2.
(స్థాపితం: 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ రోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు శ్రేష్ఠమయిన శిక్షణ ఇచ్చుచున్న సుప్రసిద్ధ సాంకేతిక సంస్థ. కనీస అర్హత S.S.L.C. పాస్, VII th Form ఫెయిల్ అయినా చాలును. కోర్సు 2 సం॥లు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి P.W.D. హైవేస్, జిల్లా పరిషత్తు, పంచాయతీ, మునిసిపల్ పట్టిక హెల్తు మున్సుగు ఇంజనీరింగ్ డిపార్టుమెంటులలో 125 రూ. పై ఉద్యోగములు దొరకగలవు. 5 సం॥లు తర్వాత గవర్నమెంటు L.C.E., L.M.E., L.E.E., పరీక్షలకు ప్రైవేటుగా హాజరగుటకు గవర్నమెంటువారు అనుమతి. ఇచ్చియున్నారు. గొప్ప విద్యార్హతలు గల అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపించబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములు, ఫస్టు క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ప్యాస్పై ఫీజు, అప్లికేషను ఫారం ఒక రూపాయి.

ఎస్. పి. జ్ఞానప్రకాశం,
M.E., A.M.I.E.,
ప్రిన్సిపాలు.

శ్రీ కోనసీమ బోసుబాబు
కాలేజి ఇండస్ట్రియల్ స్కూలు
అమలాపురం, తూర్పు గోదావరిజిల్లా
[Recognized by the Director of Technical Education Governament of Andhra Pradesh.]

ఈ స్కూలునందు చేరగోరు బాలబాలికలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇందు చేరి శిక్షణ పొందు బాలబాలికలకు, అనుబంధ హాస్టలు గలవు. కుల, మత భేదముల వివక్షణ లేకుండా ప్రవేశమిచ్చి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడును. శిక్షణ పొందువారు ఏ విధమైన ఫీజులు చెల్లించవనవరము లేదు. హాస్టలునందు చేరువారు మీవతనపు సర్టిఫికేట్సుకూడా తీసుకరావలయును.

దరఖాస్తుఫారం కావలసినవారు వారి వారి చిరునామాతోవ్రాసిన కవరు 15-6-66 తేదీలోగా పంపించవలయును.

ఇందు ఈ క్రింది కోర్సులలో శిక్షణ యివ్వబడును.

1. హేండ్‌లూమ్, వీవింగు అండ్ అగ్రికల్చర్. 2 సం॥
2. టైలరింగ్, లేస్ అండ్ ఎంబ్రాయిడరీ. 2 సం॥
3. కార్పెంటరీ అండ్ రేడియో మేకింగ్ 3 సం॥

పై కోర్సులలో చేరగోరు బాలబాలికలు కనీసము 5వ తరగతి పాసై యుండవలయును. 8వ తరగతివారు, ఆ పై తరగతులు వారికి గాని అధిక ప్రాముఖ్యత చూపబడును.

NB: పై కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు అనుభవజ్ఞులయిన కుటుంబపు Instructors నుండి కూడా దరఖాస్తులు కోరబడుచున్నవి.

[సం] జి. పుల్లయ్య,
మేనేజరు అండ్ కరస్పాండెంటు,
అమలాపురం, భూపయ్యగారహారం.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కొల్లూరు పంచాయతీకి పంపు సామాన్లు (Tube well articles) సరఫరా చేయుటకు గాను పంచాయితీ విస్తిగ్యాటిస్ ఆఫీసరుగారిచే ది 27-6-66 సోమవారము సాయంత్రం గం॥ 3.00 ల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. సకాలములో వచ్చిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం॥ 3.30 లకు హాజరైన టెండరుదార్ల లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును. కట్టవలసిన డిపాజిట్టు రు. 25/- ఇతర వివరములు ఆఫీసు పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

వై. సత్యనారాయణరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయితి,
కొల్లూరు 10-6-66.

జూన్ 20 న కేరళలో నిరసన దినోత్సవం

ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చనందుకై సమర సమితి నిర్ణయం

తిరువనంతపురం, జూన్ 12

తప్పక ధరలు నియంత్రణ సరఫరా చేయబడుతుందనీ, యితర సౌకర్యాలకోసం రాష్ట్ర పాలకులలో విధించిన జీతాలను ఉపసంహరించుకొంటామని, యింకా కొన్ని కొన్ని సౌకర్యాలను కలిస్తామని సమరసమితికి మే 24న అందిన వాగ్దానాలను అమలు పరచక ప్రభుత్వం విఫలం చెందినందుకు నిరసనగా జూన్ 20 న రాష్ట్ర వ్యాపితంగా నిరసన దినోత్సవాన్ని జరుపడానికి కేరళ సమర సమితి నిశ్చయించింది.

నేడిక్కడ జరిగిన ఈ సమర సమితి సమావేశానికి భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ అచ్యుత మీనన్ అధ్యక్షత వహించారు.

ఆహారాందోళన సందర్భంగా జరాయించిన కేసులను ఉపసంహరించుకొనడంలో ప్రభుత్వం అసహాయ వైఖరిని అవలంబిస్తున్నదని యీ సమితి తెలిపింది.

ఈ సందర్భంగానే జరిగిన పోలీసుల అత్యాచారాలపై ప్రభుత్వం బహిరంగా విచారణ జరిపించడంలోనూ, జీవన వ్యయ సూచిక అనుగుణ్యంగా కనువు భత్యం పెంచాలన్న విషయంలో ప్రభుత్వం యీ అసహాయ వైఖరిని ప్రదర్శించుచున్నదని సమితి తెలిపింది.

ప్రజానీకానికి ప్రభుత్వ వైఫల్యంగురించి చెప్పేటందుకై సమరసమితి శాఖలు బహిరంగ సభలను యేర్పాటు చేయాలని తెలిపింది.

రూపాయి విలువ తగ్గింపు

రూపాయి విలువ తగ్గింపును సమరసమితి విమర్శిస్తూ పెట్టుబడిదారీదేశాల వత్తిళ్ళ ఫలితంగా యీ చర్యకు దిగిందని తెలిపింది.

తమ న్యాయమైన కోర్కెలు తీర్చుకొనడానికి ప్రభుత్వ లోయర్‌గ్రేడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తలపెట్టిన ప్రత్యక్ష కార్యాచరణను తప్పించడానికి ప్రభుత్వం పనిచేయాలని సమితి విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర యూనివర్శిటీ ఫస్ట్ ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 13

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1966 మే లో నిర్వహించిన ఫస్ట్ యం.బి.బి.యస్, పరీక్షలో ఈ క్రింది నంబర్లుగల విద్యార్థులు కృతార్థులైనారు.

పార్టు II ఆర్గానిక్ కెమిస్ట్రీ: 501 నుండి 04 06 నుండి 14 16 18 నుండి 25 27 28 32 38 నుండి 40 42 43 44 606 90 710 13 14 19 27 1010 18 47

1016 నెంబరు ఫలితం తర్వాత ప్రకటింపబడుతుంది.

517 526 455 నెంబర్ల ఫలితాలు, రంగరాయ వైద్యకళాశాల, ఆంధ్ర మెడికల్ కళాశాలల్లోని పురుషుల ఫలితాలు యస్. సి. సి సర్టిఫికెట్స్ అందిన పిమ్మట ప్రకటించబడతాయి.

యం. ఏ. పరీక్షా ఫలితాలు

యం. ఏ. (ప్రీవియస్)

1966 ఏప్రిల్‌లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ క్రింది పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నెంబర్లు బ్రాంచ్ VII తెలుగు భాష, సారస్వతం: 1331 నుండి 39 42 44 46 43 50 51 53 55 57 58 57,

యం. ఏ. (ఫైనల్)

బ్రాంచి VII తెలుగుభాష, సారస్వతము.

ప్రథమశ్రేణి: 1623 31 32 36 నుండి 31 41 43 44 45 46 47 49 50 57 60 62 64

ద్వితీయశ్రేణి: 1629 34 35 40 42 43 51 52 53 54 55 56 58 59

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడుతాయి.

1630 1633 1661

యం. యస్.సి (ఫైనల్)

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1966 ఏప్రిల్‌లో నిర్వహించిన ఎం.ఎస్.సి ఫైనల్ బ్రాంచి II కెమిస్ట్రీ డిగ్రీపరీక్షలో ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులైనారు.

అనలైటికల్ కెమిస్ట్రీ

ప్రథమ శ్రేణి: 572 73 75 76 78 80 82.

ద్వితీయ శ్రేణి: 574 77 81.

జర్నల్: 572 నుండి 76 వరకు.

ఫిజికల్ కెమిస్ట్రీ

ప్రథమశ్రేణి: 604 05 06 08.

ద్వితీయ శ్రేణి: 607 మాత్రమే.

జర్నల్: 604 05.

రంజిత్‌సింగ్ స్మారక తపాలా బిళ్ళ

జూన్ 28 న విడుదల

న్యూఢిల్లీ, జూన్ 12

'పంజాబ్‌సింహం' అని పిలవబడే మహారాజా రంజిత్‌సింగ్ గౌరవార్థం జూన్ 28 న తంతి - తపాలాశాఖ ఒక ప్రత్యేక స్మారక తపాలాబిళ్లను విడుదల చేస్తున్నది.

జూన్ 14 న కేరళ ఆర్. యస్. పి రాష్ట్ర కమిటీ సమావేశం

ఎన్నికల వ్యూహం చర్చకై

కొచ్చాయం, జూన్, 12

వచ్చే సాధారణ ఎన్నికలలో పోటీచేయడానికి వామపక్ష పార్టీల ఐక్య సంఘటన యేర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై తమ పార్టీ వైఖరిని నిర్ణయించడానికి క్విలన్‌లో జూన్ 14 న కేరళ రాష్ట్ర రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం కానున్నదని పార్లమెంటు సభ్యులు శ్రీ కరుణాకరన్ నాయర్ నేడిక్కడ చెప్పారు.

తమ పార్టీ ఎన్నికల వ్యూహంపై రెండు ప్రతిపాదనలున్నాయని ఆయన అన్నారు.

కేరళలో వామపక్ష పార్టీల ప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి కనీస కార్యక్రమం ప్రాతిపదికపై వామపక్షగ్రూపు ఐక్య సంఘటనను ఏర్పాటు చేయాలని ఒక పక్షం ప్రతిపాదిస్తున్నదనికాంగ్రెసేతరప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని కాంగ్రెసేతర పార్టీలతో బేరాల ప్రాతిపదికమీద పరస్పరావగాహనను కావాలని రెండవపక్షం ప్రతిపాదిస్తున్నాయనీ అన్నారు.

కాంగ్రెసేతర పార్టీలతో బేరాల ప్రాతిపదిక మీద ఐక్యసంఘటన ఏర్పాటు చేయాలని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు అంటున్నారనీ, అయితే వామపక్ష పార్టీలలో ఐక్య సంఘటన చేయాలన్న ప్రతిపాదనను తాను బలపరుస్తున్నానని ఆయన అన్నారు.

ఈ విషయం రాష్ట్ర కమిటీ నిర్ణయించాలని అన్నారు.

మతతత్వ పార్టీయైన ముస్లిం లీగ్‌తో తమ పార్టీ చేతులు కలపడానికి సన్నద్ధంగా లేదని అన్నారు.

కనీస కార్యక్రమంలో ముస్లిం లీగ్‌ను కలుపనిస్తే తమ పార్టీ ప్రభుత్వంనుండి వైదొలగుతుందనీ, అయితే, అంగీకృత కనీస కార్యక్రమాన్ని అమలు పరచడానికి పూర్తిగా సహాయం చేస్తుందని అన్నారు.

హోమియో కళాశాల పరీక్షా ఫలితాలు

ఫైనల్ డి. హెచ్. యం. యస్.

గుడివాడ, జూన్ 13

ఆంధ్రప్రదేశ్ హోమియో వైద్యకళాశాల (గుడివాడ) ఈ సంవత్సరం ఏప్రిల్ లో నిర్వహించిన డి. హెచ్. యం. యస్. పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: నెం. 1 పమారి యం. ఎ. అలెక్సుట్టి, నెం. 15 డా॥ యం. కుటుంబరావు.

ద్వితీయశ్రేణి: 2 7 9 10 12 13

సర్టిలో ఉత్తీర్ణులు: 3 11.

మిడ్‌వైఫరీలో ఉత్తీర్ణులు మరియు గైనకాలజీ: 3 11.

ఫిలాసఫీ అండ్ అర్గానన్: 5 14.

మెడిసన్: 3 4 5 6 11.

మెటీరియా మెడికా: 3 11.

డి. హెచ్. యం. యస్. రెండవ సంవత్సరం

ప్రథమశ్రేణి:

సి. హెచ్. గోపాలస్వరాజు: 66.

జె. యం. గుణశేఖర్: 70.

ఇ. యం. చంద్రసేన్: 71.

శ్రీమతి వి. ఎ. లక్ష్మి భగవాన్: 72.

ద్వితీయశ్రేణి: 43 52 53 55 57 64 65 67 69.

అనాటమి: 58 63.

ఫిజియాలజీ: 50 51 61 62.

మెటీరియామెడికా: 50.

ఫిలాసఫీ: 63 69.

మద్రాసు వాణిజ్య ప్రదర్శన వాయిదా పడే సూచన

మద్రాసు, జూన్ 12

వచ్చే యేడాది మద్రాసులో జరుగనున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను వాయిదా వేయడానికి తగినంత 18, 19 తేదీలలో ప్రదర్శన నిర్వాహకుల కార్యవర్గ, సాధ్యవర్గ సంయుక్త సమావేశం అత్యవసరంగా జరుగనున్నది.

రూపాయి విలువలో తగ్గింపు అనంతరం పట్టిన దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి కావలసిన యేర్పాట్లు తగినంత చేసుకోడానికి వ్యవధిలేని కారణంగా ప్రదర్శనను వాయిదా వేయాలని కోరుతున్నామని ఒక ప్రతినిధి పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

వచ్చే సంవత్సరంలో జరుగనున్న ఎన్నికం దృష్ట్యా ఈ ప్రదర్శనను వాయిదా వేయడానికి మద్రాసు పరిశ్రమలమంత్రి ఆర్. వెంకట్రామన్, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ షాలు అంగీకరిస్తున్నారు.

భారత్ ఫుట్‌బాల్ శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

ప్రముఖ ఆటగాండ్లఎన్నికకై

ఉదకమండలం, జూన్ 11

వచ్చే సంవత్సరం డిసెంబరులో బాంకాంగ్‌లో జరుగనున్న ఆసియన్ అథలెటిక్స్‌లో భారత 'సోకర్' బిడుదును నిలబెట్టుకొనడానికి కొంతమంది భారతీయ ఫుట్‌బాల్ అటగాండ్రను ఎన్నిక చేసేందుకు వీలుగా భారతదేశంలో అనేక కేంద్రాలలో శిక్షణా శిబిరాలను ప్రారంభించడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలని, నేడిక్కడ సమావేశమైన అఖిలభారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ సాంవత్సరిక సర్వసభ్య సమావేశం నిశ్చయించింది.

ఈ సమావేశానికి ఏ. ఐ. యఫ్. ఏ. అధ్యక్షుడు శ్రీ దత్తారే అధ్యక్షత వహించారు.

హాకీపోటీలలో తటస్థపుపై భారత్ గెలుపు

అలెగ్జాండ్రియా జూన్ 12

ఇక్కడ జరుగుచున్న అంతర్జాతీయ హాకీ పోటీలలో భారతదేశంజట్టు ఈ జట్టుజట్టును 2.0 గోలుతో ఓడించింది. రెండవ సగంలోనే రెండు గోలులు భారత్ సంపాదించింది. ఇనాముద్దీన్, జోగిందర్‌సింగ్‌లు చెరొక గోలు చేశారు.

కాంగ్రెస్ ఓటమితో ప్రతి పక్షాల ఐక్యత

డి. యం. కె. తీర్మానం

తిరుచునాపల్లి, జూన్ 12

వచ్చే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కాంగ్రెసేతర పార్టీలన్నీ సంఘటితం కావాలని తిరుచునాపల్లి తంజావూరు ద్రవిడమున్నేట్ర కజకం, ప్రాంతీయ మహాసభ నేడు పిలుపునిచ్చింది.

మహాసభ తన తీర్మానంలో యీ విధంగా తెలియ చేసింది:

గత 11 సంవత్సరాలుగా సాగిన కాంగ్రెస్ పాలనలో విపరీతంగా పన్నులు పెరిగాయి. ద్రవ్యోల్బణం పెరిగింది. ధరలు పెరిగాయి. అవినీతి, నిరుద్యోగం పెరిగింది.

ప్రతిపక్ష పార్టీలతో ఎన్నికల ఒప్పందం చేసుకోవాలని మా పార్టీ నిర్ణయాన్ని మహాసభ పూర్తిగా బలపరుస్తున్నది.

జూలైలో డి.ఎమ్.కె. పార్టీజనరల్ కౌన్సిలు సమావేశం

తిరుచీరాపల్లి, జూన్ 13

డి. ఎమ్. కె. పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం వచ్చే జూలై నెలాఖరులోగా జరుగుతుంది.

ఆ సమావేశంలో రెండుకమిటీలను ఎన్నుకుంటారు. ఒక కమిటీ కాంగ్రెసేతర రాజకీయ పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనేందుకు గల అవకాశాలను పరిశీలించడానికిగాను విపక్ష రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతుంది. మరొక కమిటీ అన్ని జిల్లాలలోను పర్యటన జరుపుతుంది.

మద్రాసులో డిసెంబరు నెలలో జరిగే రాష్ట్ర డి. ఎమ్ కె. మహాసభ వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీచేసే ప్రాంతీయ్యర్థుల పేర్లను ఎన్నికల ప్రణాళికను ప్రకటిస్తుంది.

హైద్రాబాద్‌లో డా॥ నాగేంద్రకు సన్మానం

హైద్రాబాద్, జూన్ 12

ఢిల్లీ విశ్వవిద్యాలయ హిందీశాఖ అధిపతి, ప్రొ॥ నాగేంద్రను హైద్రాబాద్ హిందీ అకాడమీవారు నేడిక్కడ సన్మానించారు.

శ్రీ నాగేంద్ర ప్రముఖ హిందీ భాషా వాగ్మేయులు, విమర్శకులు.

1965-66 సంవత్సరంలో రససిద్ధాంత అనే 'హిందీ' గ్రంథాన్ని వ్రాసినందుకు ఢిల్లీ సాహిత్య అకాడమీ వారు బహుమతి యిచ్చారు.

ఈగ్రంథానికి తెలుగు అనువాదం గూడా ఈ సన్మాన సభలో ఆవిష్కరింపబడింది ఈగ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ యస్. యన్. గుప్తా ఆవిష్కరించారు.

రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ వాసుదేవరాయన్ అధ్యక్షత వహించారు.

ఇస్లామిక్ శిఖరాగ్ర సభ పట్ల సోమాలియా సముఖత

కరాచి, జూన్ 12

ఇస్లామిక్ రాజ్యాల శిఖరాగ్ర సభలో పాల్గొనడానికి తమదేశం సుముఖంగా వుందని పాకిస్తాన్‌లో పర్యటించే అందు యి కుడు కు వచ్చిన సోమాలియా వాణిజ్య ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న సోమాలియా విదేశాంగమంత్రి యూసఫ్ దువాలె నేడిక్కడ ప్రకటించారు.

సౌదీ అరేబియా రాజధానినుండి తిరిగి వస్తున్న సమావారాన్నిబట్టి యీ సభకోసం తయారులోనే ఒక సన్నాహక కమిటీ యేర్పాటు జరిగిందని ఆశిస్తున్నాము అని ఆయన చెప్పారు.

ఇస్లామిక్ రాజ్యాల సభ సాంఘిక, సాంస్కృతికి, ఆర్థిక సమస్యలకు మాత్రమే పరిమితం కావాలని తమదేశం కోరుతున్నదనీ, సైనిక ఒప్పందాలను మాత్రం తమ దేశం వ్యతిరేకమని ఆయన చెప్పారు.

ముస్సోరి అడవులో భీకర దావానలం

రు. 25 లక్షల కలప నష్టం

ముస్సోరి, జూన్ 12

ముస్సోరి, లాండోర్ పర్వత సానువులోని అడవి ప్రాంతంలో రగిలిన దావానలాన్ని ఒక వారం పాటు ప్రయత్నించిన మీదట అదుపులోకి తెచ్చారు

ప్రదేశ్ శిక్షణశిబిరం చెందిన 2 వందల మంది క్యాడెట్లు, వందమంది సైనికులు శుక్రవారంనాడు లాండోర్ కంటోన్‌మెంటుకు వచ్చిన వరకు వచ్చిన మంటలను అతి కష్టంమీద చల్లార్చగలిగినారు.

ఈ ప్రాంతంలో 25 లక్షల రూపాయల విలువైన చెట్టుకాడు, యితర కలప నష్టమైపుంటుందని అనధికారవర్గాల అంచనా. అధికార అంచనా యింకా తెలియవలేదు.

రాయచూర్‌లో ప్రణాళిక ప్రచార కార్యక్రమం

శ్రీ రాజ్ బహదూర్‌చే ఆగస్టు 9 న ప్రారంభోత్సవం

రాయచూర్, జూన్ 13

రాయచూర్‌లో పక్షం రోజులపాటు జరిగే ప్రణాళిక ప్రచార కార్యక్రమానికి కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ఆగస్టు 9 న ప్రారంభోత్సవం జరుపుతారని గుల్బర్గా డివిజనల్ కమిషనర్ శ్రీ జి. వి. కె. రావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

పక్షంరోజులపాటు జరిగే ఈ ప్రణాళిక ప్రచార కార్యక్రమాన్ని, రాయచూర్, బళ్లారి జిల్లాలలో ఒకేసారి జరుపుతున్నారు.

కాన్పూర్‌లో 500 మంది ప్రదర్శన

కార్పొరేషన్ తమ గుడిసెలను తొలగించినందుకు నిరసనగా

కాన్పూరు, జూన్ 12

నేడిక్కడ జిల్లా మేజిస్ట్రేటు. ఎ.డి.ఎం. నివాసం యెదుట గోవిందనగరు కాలనీ నివాసులు 500 మంది ప్రదర్శన జరిపారు. హరిజనుల గుడిసెలను కార్పొరేషన్ అధికారులు పీకివేసినందుకు నిరసనగా వీరీ ప్రదర్శన జరిపారు.

గుడిసెలను పీకివేసిన ఫలితంగా 100 మంది కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు.

వీరికి సదుపరిహారం యివ్వవలసిందిగా జనసంఘ ఆఫీసు కార్యదర్శి శ్రీ వాత్సవ జిల్లా మెజిస్ట్రేటుకు ఒక మెమొరాండం సమర్పించారు.

కొసిగిన్ ఆందోళన

(1వ పేజీ తరువాయి)

విషయంలో సోవియట్ ప్రభుత్వంతో పర్యవసన కొద్దిపాటి ఉపయోగం వుంటుందని భావించబడుతున్నది.

సోషలిస్టుదేశాల ఆందోళన

ప్రపంచ బ్యాంకు తెచ్చిన పత్తిడికి భారతదేశం తట్టుకొని నిలబడలేక రూపాయి విలువ తగ్గించుకుందనీ, సోషలిస్టు దేశాలతోగల భారతదేశ వర్తకాన్ని పశ్చిమదేశాలకు మళ్ళించడానికి తగ చర్య దారితీయగలదనీ సోషలిస్టు దేశాలు భావిస్తున్నట్లు వార్తలు.

ఇటీవల కాలంలో భారతదేశ వర్తక సంబంధాలు సోషలిస్టు దేశాలతో బలపడ్డాయి ఇందువలన భారతదేశ ఆర్థిక విదేశ వర్తకంలో సోషలిస్టు మార్కెట్ గణనీయమైన పాత్ర వహించుకుంది. భారత ఆర్థిక వ్యవస్థ సుస్థిరత పొందింది. భారతదేశంపై పశ్చిమ రాజ్యాల ప్రాబల్యం తగ్గించడం ప్రారంభమైంది.

కాని ఈ చర్యతో ఇప్పుడు మళ్ళీ భారత ఆర్థిక వ్యవస్థపై పశ్చిమరాజ్యాల ప్రాబల్యం పెరిగే సూచనలున్నవి.

రూపాయి విలువ తగ్గింపువల్ల సోషలిస్టు దేశాల సరకులు దిగుమతికి మింజావలె భారతదేశం పూర్వకంటె ఎక్కువసరకులు ఎగుమతి చేయవలసి వుంటుంది. దీనిని సాధించాలంటే పశ్చిమ రాజ్యాలు సోషలిస్టు మార్కెట్‌నుండి భారతదేశ ఎగుమతులను తమ మార్కెట్‌కు మళ్ళించడానికి యత్నించగలవు. అందువలన భారతదేశం సోషలిస్టుదేశాలకు ఇప్పుడు ఎగుమతి చేస్తున్న సరకులు బాగా తగ్గిపోగలవు.

ఇండోనేషియాకు 3 కోట్ల డాలర్ల పాక్ ఋణం

జకార్తా, జూన్ 12

తక్షణవసర వస్తువుల దిగుమతి చేసేందుకు వీలుగా ఇండోనేషియాకు పాకిస్తాన్ 3 కోటి డాలర్ల ఋణం యిస్తున్నది.

పాక్ విదేశాంగ మంత్రి జుల్. ఏ. భుట్టో నాలుగు రోజులపాటూ జరిగిన వర్యదన ముగింపు సందర్భంగా నేడు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం తెలియచేయబడింది.

ఈ ఋణంపై ఉభయ దేశాలమధ్య వ్యాపార సంబంధాల విషయాలను పరిశీలించడానికి వచ్చే మాసంలో ఇస్లామాబాద్‌లో సమావేశం జరుగుతుందని భుట్టో చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ లో సంభవించిన తుఫానువల్ల 10 మంది మరణించారు.

అబ్దుల్లా విడుదలకు తారాసింగ్ డిమాండు

జలంధర్, జూన్ 12

షేక్ అబ్దుల్లాను వెంటనే విడుదలచేయాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ డిమాండ్ చేశారు. షేక్ అబ్దుల్లాపై ప్రభుత్వానికి నమ్మకం కుదిరితే అయన కాశ్మీరు సమస్య పరిష్కారానికి కోరాడ చేయగలరని తారా సింగ్ అన్నారు.

పత్రికలవారితో ఇష్టాగోష్ఠి జరుపుతూ మాస్టరు తారాసింగ్ పాకిస్తాన్‌తో కాశ్మీర్ విషయాన్ని చర్చించాలని తాను అభిప్రాయపడడంలేదని ఆయన అన్నారు.

నిర్బంధులకు స్వయంనిర్ణయాధికారం కావాలన్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ ఆయన దానికై ఆందోళనచేసే సమయం ఆసన్నమైనదని అన్నారు.

అమ్మకపు నోటిఫికేషన్

ఇందు మూలముగా తెలియపర్చునదేమనగా యీ శాఖకు చెందిన దిగువ తెలిపబడిన ప్లాంటు 5—7—1966 వ తేదీన ఉదయం 11 గంటలకు ఆసిస్టెంటు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) టి. అండ్ యం. సబ్ డివిజన్, విజయవాడ వారిచే వారి ఆఫీసులో బహిరంగ వేలములో అమ్మబడును.

ప్రభుత్వపాట మొత్తము ఒక్కొక్కదానికి దిగువ తెలియపర్చబడినది. పాటదారులు పాటలో పాల్గొనబోవుచుంటు పాట మొత్తములో 3 శాతం డిపాజిట్టుగా కట్టవలెను. ఎన్నికకాని పాటదారుల మొత్తము పాట పూర్తి అయిన వెంటనే వాపసు చేయబడును.

బహిరంగ పరిశీలనార్థం ప్లాంటు, ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం గంటలకుండి సాయంత్రం 5 గంటలవరకు తెరచి వుంచబడును.

ఎన్నిక అయిన పాటదార్లు, అమ్మకము నిర్ణయమై, వారికి తెలియపర్చిన 30 దినములోపు మిగతా 3 శాతం పాట మొత్తము చెల్లించవలయును.

ఇతర అన్ని అమ్మకపు వరతులు ఎ. పి. డబ్ల్యు 'D' కోడ్ యొక్క అనుబంధ 'X' ప్రకారం నోటీసుబోర్డులో వుంచబడును. మరియు అసిస్టెంటు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) టి. అండ్ యం, సబ్‌డివిజను ఆఫీసు, విజయవాడ వారి ఆఫీసులో చూడవచ్చును.

నెం	ప్లాంటు వివరం	ప్రభుత్వపాట మొత్తం
1.	జూన్ ఫిడేలర్‌స్టాన్ రోలర్ నెం. 17461 బాయిలర్ నెం. 2605	రూ. 2,000-00
2.	డబ్ల్యు. డి. 6 ఇంజన్‌తో ఫిట్ చేయబడిన వి. ఫున్. యఫ్. రోలర్ నెం. 21948	రూ. 4,000-00
3.	ఇంజను లేకుండా కిరణ్ కాంక్రీట్ మిక్సర్ నెం. — లేదు.	రూ. 2,000-00
4.	గాలియన్ టానిడెమ్ రోడ్ రోలర్ యం. డి. యల్, 633	రూ. 2,000-00
5.	మెల్కోమ్ మోర్ రోడ్ రోలర్ నెం. 66	రూ. 2,000-00
6.	మెల్కోమ్ రోడ్ రోలర్ నెం. 37	రూ. 2,000-00
7.	గాలియన్ టాన్‌డెమ్ రోడ్ రోలర్ నెం. 8392, డబ్ల్యు. డి. 6 ఇంజన్‌తో సహా	రూ. 3,000-00

(సం.) యస్. యస్. శాస్త్రి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్, అండ్ బి.)
టి. అండ్ యం. డివిజను
విజయవాడ-2

జూలై
మాసాన్ని
మీకు లాభసాటి మాసంగా చేసుకోండి

మీరు ఎక్కువ డబ్బు సంపాదించుకోడానికి యూనిట్ ట్రస్ట్ ప్రత్యేకంగా సమకూరుస్తున్న అవకాశాన్ని వినియోగించుకోండి

జూలై 1వ తేదీనుంచి మీకు లాభదాయకమైన ధరలకు యూనిట్‌లను యూనిట్ ట్రస్ట్ మీకు అమ్ముతుంది. మీకోసం ప్రత్యేకంగా కల్పించబడిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి.

స్టాంపులవలె తేలికగా ఇప్పుడు యూనిట్‌లను కొనుక్కోవచ్చు

దేశం మొత్తంలోనున్న కమ్మర్షియల్ బ్యాంకుల 4,000 బ్రాంచిలలోనే కాకుండా 14,000 పోస్టు ఆఫీసులలో దేనిలోనైనా ఇప్పుడు తేలికగా మీరు యూనిట్‌లను కొనుక్కోవచ్చు.

యూనిట్‌లలో పెట్టుబడి పెట్టి అధిక సౌకర్యాలు పొందండి

1. మీ పెట్టుబడికి రక్షణ
2. నిలకడ అయిన వరుమానం
3. తేలికగా నగదుగా మార్చుకోడానికి వసరు
4. లాభదాయకమైన పన్ను మినహాయింపులు రు. 1000 లు దాకా వచ్చే లాభాలపై పన్ను విధించబడదు. ఈ లాభాలపై అసలుచోట పన్ను వేయరు.

"తిరగ పెట్టుబడి ప్రణాళికా"ను విస్మరించబోకండి. మీ పెట్టుబడి వృద్ధిచేసుకోడానికి ఇది సదవకాశం

మీరు కోరితే మీ యూనిట్‌లపై వచ్చే లాభాన్ని యూనిట్ ట్రస్ట్ తిరిగి పెట్టుబడి పెట్టి మీకు మరింత లాభాన్ని చేకూర్చి పెడుతుంది. ఈ యూనిట్‌లను సరసమైన ధరలకు ట్రస్ట్ మీకు కొనిపెట్టుతుంది. యూనిట్‌లమీద మీకు వచ్చే లాభం, మీరు తిరగ పెట్టుబడి పెట్టదలుచుకున్న యూనిట్‌ల మొత్తాన్ని కొనడానికి తక్కువైతే, ఆ తక్కువైన మొత్తాన్ని నెమ్మది మీదట మీరు చెల్లించవచ్చు.

ఉత్తమమైన దానిలో పెట్టుబడి పెట్టండి—యూనిట్ ట్రస్ట్‌లో పెట్టుబడి పెట్టండి

సురక్షితంగా ఎక్కువ డబ్బు సంపాదించుకోడానికి పూర్తి వివరాలకు, సంతోషకరమైన దిగువ చిరునామాకు వ్రాయండి:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి లైఫ్ బిల్డింగ్, 45, వీరనారీమన్ రోడ్, బొంబాయి-1.
● 8, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా 1 ● రిజర్వ్ బ్యాంకు బిల్డిం